www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 28- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 89 | పేజీలు : 12 + 12 | వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# విద్యుత్‌పై నాలుక మడతేసిన చంద్రబాబు

**ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి**

**వైకాపా ఆందోళనలో విమర్శలు గుప్పించిన అంబటి**

**గుంటూరు:** మేం వస్తే..విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం...కరెంట్ సక్రమంగా ఇస్తామన్న బాబు ఇప్పుడు మాటమార్చి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు.

2



# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

## ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము

### ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి

- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

**న్యూఢిల్లీ, (నినాదం):**

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది.

2

## గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిన భారత్

- ఆయన మరణం దేశానికి తీరని లోటు
- భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన చంద్రబాబు

**న్యూఢిల్లీ, (నినాదం):**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పో యిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దిల్లీలో మన్మోహన్ పార్థివదేహా నికి నివాళులర్పించిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.





## మన్మోహన్‌కు సోనియా నివాళి

ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి

నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం

తెలంగాణ పట్ల

# నిర్లక్ష్యం

- మంత్రుల సిఫార్సుల బేఖాతర్
- అప్పట్లో పొరటపాటున శ్రీశైలం కోల్పోయాం
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు




**శ్రీశైలం:** తిరుమలలో తెలంగాణ భక్తులు జరుగుతున్న అసౌకర్యం, అవమానాలపై తెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు.తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని మంత్రి కోరారు.

వైసిపికి మరో నేత

# రాజీనామా

**రాజకీయాల నుంచి తప్పకున్న మాజీ ఐఎఎస్ ఇంతియాజ్**

**కర్నూలు:** ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాకులు తగులుతూ వస్తున్నాయి.. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు.. ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది పార్టీని వీడారు.. కూటమి పార్టీలో చేరుతున్నారు..

02

ఆస్తికోసమే

# పర్లయ్య హత్య

**కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ నయూం అస్మీ**

# మన్మోహన్ గొప్ప ఆర్థిక వేత్త

## ఆయన మరణం తీరని లోటు: జగన్



పులివెందుల,డిసెంబర్27(ఆర్ఎన్ఎ): మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో జగన్ మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణల తో దేశ పురోభివఅద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ గా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందని చెప్పారు.

# విద్యుత్ రంగాన్ని దివాళా తీయించిన జగన్

## 30వేలకోట్ల భారం మోపిన మాజీ సిఎం

### ట్రూ అప్ ఛార్జీలపై ఎందుకు మాట్లడడం లేదు

### వైసిపి పాలనపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి:**

**తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ పై మంత్రి మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు. జగన్ విద్యుత్ సమస్యలపై ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. 'యూనిట్ కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌ను 8 నుండి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారని ఆయన మండిపడ్డారు.**

సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి, ఏపీకి 10 వేల మెగా వాట్ల పునారుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని మంత్రి విమర్శించారు. 2022 నుండి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ. 17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించింది. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుండి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాడం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్ కు మాత్రమే చెల్లిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. వీటిగురించి సమాధానం చెప్పకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి మండిపడ్డారు.

➤ 2వ పేజీలో..



సూర్య ఘర్‌ను సద్వినియోగం

# చేసుకోవాలి

- పథకంతో ఆర్థిక స్వావలంబనతోపాటు పర్యావరణానికీ మేలు
- కరెంటు బిల్లుల భారానికి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు వీలు
- మిగులు విద్యుత్ ద్వారా ఆదాయాన్నీ ఆర్జించవచ్చు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

02

**విజయవాడ:** భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పీఎం సూర్యఘర్ పథకంతో లబ్ధి పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు.

## విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

### రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన

**ర్యాలీలు, ధర్నాలతో నిరసన ధ్వని**

**కూటమి ప్రభుత్వం హామీని మరచిందని విమర్శలు**

**సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస**

02






అమరావతి,

: విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యతు ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు.

➤ 2వ పేజీలో..



# ఏడు నెలలుగా ప్రజలకు బాబు షాక్

**విద్యుత్ పోరుబాటకు భారీగా జనస్పందన**

**మాజీమంత్రి కన్నబాబు వెల్లడి**

**సూపర్ సిక్స్ కాదు.. సూపర్ షాక్ అన్నట్లుగా పాలన**

**కాకినాడ,(నినాదం):**

**గత ఏడు నెలలుగా చంద్రబాబు ప్రజలకు షాక్ ఇస్తున్నారని.. ఆరోగ్యశ్రీ ఉందా? లేదా? అనే పరిస్థితికి తీసుకువచ్చారంటూ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు మండిపడ్డారు.**

శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్సులిన్ కూడా లేని పరిస్థితి ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారని.. కొందర్ని తొలగించారని కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ కాదు.. సూపర్ షాక్ అన్నట్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. భుజాలపై మోసే సొంత మీడియా ఉండడమే చంద్రబాబు అదృష్టం. పేరులో ఉచితం తప్పా.. ఉచిత ఇసుక ఎక్కడా?. చంద్రబాబుకు ఇస్తున్న షాకులకు ఎవరూ మినహాయింపు కాదు. బాబు వస్తే తమకు స్వర్గం అనుకున్న మద్యం ప్రియులకు కూడా షాక్ ఇచ్చారు' అని కన్నబాబు దుయ్యబట్టారు.

➤ 2వ పేజీలో..

# సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని.. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటికి గతంలో దాదాపు మూడు వేల వరకు కరెంటు బిల్లు వచ్చేదని.. ఇప్పుడు పూర్తిగా జీరో బిల్లు వస్తోందని.. తాజా బిల్లును చూస్తే తన అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడంతో రూ. 325 ప్రభుత్వం నుంచి తిరిగి పొందే అవకాశం వచ్చిందన్నారు. పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యు సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్దిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా అయిదు నెలల కిందట 3 కేవీ సామర్థ్యమున్న సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నానని.. దీంతో చాలా ప్రయోజనం పొందుతున్నానని పథకం లబ్దిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ తెలిపారు. రూ. 78 వేల రాయితీ లభించిందని.. ఈ పథకం చాలా ఆనందాన్నిస్తోందని.. ఇది చాలా మంచి పథకమని అన్నారు. మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల తిరిగి ఆదాయం వస్తోందన్నారు. మరో ఇద్దరికి ఈ సౌర విద్యుత్ వ్యవస్థ పెట్టించానని.. సామాజిక బాధ్యతగా మరో పది మంది పథకం ద్వారా ప్రయోజనం పొందేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు.

గుంటుపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి.. అక్కడి కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌పై నాలుక మడతేసిన చంద్రబాబు

**గుంటూరు:** మేం వస్తే..విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం...కరెంట్ సక్రమంగా ఇస్తామన్న బాబు ఇప్పుడు మాటమార్చి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'తమ్ముళ్లు మీరు మాకు ఓటు వేయండి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తగ్గించడం సంగతి దేవుడు ఎరుగు, చార్జీల మోత మోగుతుంది. వైసీపీకి 11 సీట్లు అనుకోవద్దు, సంబర పడవద్దు.. 40 శాతం ఓట్లు ఉన్నాయి అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. సిఎంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని కాదని, కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, ప్రజల తరఫున పోరాడితే, వైసీపీ నాయకులు పై సోషల్ మీడియా పేరుతో కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ చార్జీలు వసూలు చేయాలని చూస్తుందని, ఆ విషయాన్ని నిలదీస్తే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. నాతో సహా ,వైసీపీ సీనియర్ నాయకులు, అందరి మీద కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడి రాజకీయాలు చేసేవాళ్లం కాదన్నారు. విద్యుత్ చార్జీలతోపాటు, ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి బస్తాకు కనీసంగా. 1740 గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా గిట్టుబాటు ధరకు కొనలేదని, 1300కు, 1400కు బేరాలు ఆడి మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారన్నారు. అయినా ప్రభుత్వానికి పట్టడం లేదని అంబటి తీవ్రంగా ఆరోపించారు.

## గొప్ప ఆర్థికవేత్తను ..

ఆయన మరణం బాధాకరమన్నారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చా రని.. అనేక పదవులను సమర్థంగా నిర్వహిం చారని చెప్పారు.భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు.. కానీ, ఆయన భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు. ఢిల్లీలోని మన్మో హన్ సింగ్ నివాసానికి చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు.. మన్మోహన్ లేని లోటు ఎవరూ పూడ్చలేరన్న ఆయన.. ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, యూజీసీ చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించారు.. దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచారని గుర్తుచేశారు..


ఇక, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి దశ దిశను రూపొందించారు మన్మోహన్ అని కొనియాడారు చంద్రబాబు నాయుడు.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్టీఐ చట్టం, నరేగా, ఆధార్ లాంటి ఎన్నో పాలసీలు తీసుకొచ్చారు.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఉన్నతమైన పదవుల్లో పనిచేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్.. ఆయన మంచి రాజకీయ నాయకుడన్న చంద్రబాబు.. మన్మోహన్ సింగ్ భావజాలం శాశ్వతంగా ఉంటుందన్నారు.. ఆయన లేకపోవడం దేశానికి తీరని లోటు.. బాధాకరం అంటూ చంద్రబాబు నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు.. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రధాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

## భూముల మార్కెట్ ధరలు పెంపు!

**రిజిస్ట్రేషన్ల కోసం పరుగులు పెడుతున్న ప్రజలు**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో భూముల మార్కెట్ ధరలు పెరుగుతాయని జోరుగా ప్రచారం జరుగుతున్నది. దీంతో శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలతో కిటకిటలాడాయి.భూముల మార్కెట్ రేట్ పెరిగితే రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా పెరుగుతాయనే కారణంతో ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పరుగులు పెడుతున్నారు. ఈ నెల 30న సీసీఎల్‌ఏలో కీలక సమావేశం జరగనున్నది. భూముల మార్కెట్ ధర పెంపుపై ఈ సమావేశంలో చర్చించే అవకాశమున్నది.

## జనవరి 10 నుంచి వైకుంఠ ఏకాదశి



**తిరుపతి:**ఏకాదశి ద్వార దర్శనాల సందర్భంగా జనవరి 7వ ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని టీటీడీ ఆలయ అధికారులు వివరించారు. ఆనంద నిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారని వెల్లడించారు.ఈ సమ యంలో స్వామివారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి , శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని తెలిపారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో ఒకరోజు ముందుగా 6వ తేదీన సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల వల్ల అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి కృష్ణతేజ గెస్ట్‌హౌజ్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు . నిన్న స్వామివారిని 59,564మంది భక్తులు దర్శించుకోగా 24,905 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.18 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామనీ చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆస్తికోసమే పర్లయ్య హత్య

**కేసును ఛేదించిన పశ్చిమ పోలీసులు**
**వివరాలు వెల్లడించిన ఎస్పీ నయూం అస్మీ**

**ఏలూరు** పశ్చిమ గోదావరి జిల్లాలో సంచలనం సృష్టించిన చెక్కపెట్టెలో మృతదేహం కేసు పోలీసులు ఛేదించారు. ఆస్తికోసమే పర్లయ్యను హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసులో దర్యాప్తు పూర్తయిందని ఎస్పీ నయీం అస్మీ తెలిపారు. ఈనెల 19న సమాచారం రాగానే ఉండి మండలం యండగండిలోని ఘటనాస్థలికి వెళ్లి దర్యాప్తు మొదలుపెట్టామన్నారు. ఈ కేసులో శ్రీధర్ వర్మ, అతడి రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉన్నట్లు తేల్చామని చెప్పారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు. 'మృతదేహం ఎలా వచ్చిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించాం. రంగరాజు కుమార్తెలు తులసి, రేవతి మధ్య గొడవలు ఉన్నాయి. రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో వివాహం జరిగింది. తులసిని భర్త వదిలేయడంతో పుట్టింటికి వచ్చి ఉంటోంది. రంగరాజుకి 2.5ఎకరాల పొలం, కొంత స్థలం, బంగారం ఉన్నాయి. రంగరాజు ఆస్తి కోసం కుట్ర పన్నిన వర్మ.. తులసి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఈ కుట్రలో ఇరికించాలని చూశాడు. క్షత్రియ సేవా సమితి పేరిట తులసి ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నట్లు కొన్నాళ్లు వర్మ, రేవతి నాటకమాడారు.ఈ క్రమంలో కొన్నిరకాల వస్తువులను శ్రీధర్‌వర్మ పంపారు. డిసెంబర్ 19న పర్లయ్య మృతదేహం పంపించారు. డెడ్‌బాడీతో తులసిని భయపెట్టి.. ఆస్తి జోలికి రాకుండా చేయడమే లక్ష్యంగా వర్మ ఈ పన్నాగం పన్నాడు. పర్లయ్యను పట్టించుకునే వారు లేకపోవడంతో ఆయనను చంపేశారు. సుష్మకి చెందిన పొలంలో హత్య చేశారు. తాగి ఉన్న సమయంలో నైలాన్ తాడుతో కట్టి చంపారు. పర్లయ్యకు ముందు మరో వ్యక్తిని చంపాలని వర్మ ప్లాన్ చేశాడు. చెక్కపె÷-టటె పార్సిల్‌లో మృతదేహం ఇంటికి రావడంతో తులసి తొలుత భయభ్రాంతులకు గురైనా.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ఎక్కడి నుంచి వచ్చిందన్న కోణంలో విచారించగా అసలు నిందితుడు శ్రీధర్ వర్మ పాత్ర బయటపడింది. నిందితుడిని మచిలీపట్నం సమీపంలో అరెస్టు చేశాం. మామ ఆస్తి, అందులో తులసికి చెందాల్సిన వాటాపై కన్నేసి ఈ పథకం రచించినట్లు విచారణలో వర్మ తెలిపాడు. అతడిని ఏం చేసినా అడిగే వారు ఉండరనే తమ కుట్రలో పావుగా వాడుకుని బలిచేశారు. జూన్ నుంచి ఈ కేసుకు కుట్ర పన్నారు 100 మంది పోలీసు సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు' అని ఎస్పీ వివరించారు.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి..
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం



న్యూఢిల్లీ: భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకుంది.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# విద్యార్థిని వేధింపుల కేసులో ప్రొఫెసర్ అరెస్ట్

**తిరుపతి:** విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రొఫెసర్ వికృత చేష్టలకు దిగాడు. విద్యార్థినులను కన్నబిడ్డలుగా చూసుకోవాల్సిన ఆయన కీచక పర్వానికి పాల్పడ్డారు. ఇంగితం కూడా లేకుండా ఓ విద్యార్థిని పట్ల ప్రొఫెసర్ అసభ్యంగా ప్రవర్తించాడు. తిరుపతిలోని వెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై వేధింపుల పర్వం వెలుగుచూసింది. ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులంతా కలిసి ఆందోళనకు దిగారు. ప్రొఫెసర్‌ను విధుల నుంచి తప్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. దీంతో యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రొఫెసర్ వేధింపులపై విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఓ విద్యార్థినిని ప్రొఫెసర్ ఉమా మహేష్ అసభ్యంగా వేధింపులకు గురిచేశాడు. వేధింపులు ఎక్కువ అవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు ప్రొఫెసర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

అనంతపురం జిల్లాకు చెందిన మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రొఫెసర్ ప్రవర్తించాడు. క్లాస్ రూమ్‌లో ఒంటరిగా ఉన్న విద్యార్థినిని సెక్సువల్‌గా వేధింపులకు ప్రొఫెసర్ ఉమా మహేష్ గురిచేశాడు. విద్యార్థినిని వేధించిన విషయం తల్లిదండ్రులకు తెలపడంతో రూరల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 466/2024 కేసు నమోదు చేశారు. యూనివర్సిటీ ఫ్లై ఓవర్ వద్ద ఉన్న ఉమా మహేష్‌ను తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవింద్ అరెస్టు చేశారు. ప్రొఫెసర్ ఉమా మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో ప్రొఫెసర్ ఉమా మహేష్‌పై ఏమైనా కేసులు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. గతంతో అతను పనిచేసిన కాలేజీల్లో కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి

కమలాపురం రూరల్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఏడీఏ కార్యాలయ ఆవరణంలో ఏడీఏ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన డ్రిప్ ఇరిగేషన పరికరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆ నేలకు అవసరైన నీరు, పోషక పదార్థాలు అందినప్పుడే మంచి పంటలు పండి దిగుబడి అధికంగా వస్తుందన్నారు. సన్న, చిన్న కారు రైతులు ఐదు ఎకరాల లోపు వారికి 90 శాతం సబ్సిడీతోనూ, ఐదు ఎకరాలు పైన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ రైతులకు 70శాతం సబ్సిడీతో ఈ పరికరాలను అందిస్తున్నామన్నారు. కమలాపురం ని యోజకవర్గం కరువు ప్రాంతం కాబట్టి ముం దుగా ఈ ప్రాంతంలో రైతులకు పరికరాలు పంపిణీ చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన అనుమతించారన్నారు. పరికరాలు అందని వారు ఆనలైనలో నమోదు చేయించుకోవాలన్నారు. వారికి కూడా 15 రోజుల్లో డ్రిప్ పరికరాలు అందే విధంగా చూస్తామన్నారు.



## పేర్ని జయసుధ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**మచిలీపట్నం:** మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 30న బెయిల్ పిటిషన్‌పై ఉత్తర్వులు ఇవ్వనున్నారు. పేర్ని నాని తన సతీమణి పేరుతో పౌరసరఫరాల సంస్థకు మచిలీపట్నంలో గోదాము అదదెకిచ్చారు. ఇందులో నిల్వ ఉంచిన 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమవడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జయసుధతో పాటు గోదాము మేనేజర్ మానస్ తేజపై మచిలీపట్నం తాలూకా స్టేషన్‌లో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు జయసుధ మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది వరదరాజులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా లంకే వెంకటేశ్వరరావు వ్యవహరించారు.

## ఏడు నెలలుగా చంద్రబాబు ప్రజలకు షాక్

'ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు ఇవాళ వైఎస్సార్‌సీపీ పోరుబాట దిగ్విజయంగా జరిగింది. విద్యుత్ భారం, మూడు డిమాండ్లను అధికారులకు వినతిపత్రం ద్వారా అందించాం. ఒక్క నెలలోనే ఆరు వేల కోట్లు విద్యుత్ ఛార్జీల రూపంలో వసూలు చేసే కార్యక్రమం జరుగుతుంది. ఇంకా ఎంత కాలం జగన్ నామ స్మరణం చేస్తారని చంద్రబాబును ప్రశ్నిస్తున్నాను. పచ్చి అబద్దాలను కూటమి ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టింది. చంద్రబాబు సర్కార్ ఎన్ని కుట్రలు చేసిన ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ పోరు ఆపదు.' అని కన్నబాబు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ అంటే వైఎస్సార్ గుర్తుకు వస్తారు. తొమ్మిది గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌ది. రైతుల ఉచిత విద్యుత్ కోసం ఫీడర్లను ఆధునీకరించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పట్ల ప్రజల ఆగ్రహం బయటకు వచ్చింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి' అని చంద్రబాబు సర్కార్‌ను కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు.

## ఫలించిన తెలంగాణ నేతల ఒత్తిడి

**సిఫార్స్ లేఖలు ఆమోదస్తామన్న టిటిటి**
**వారంలో రెండురోజులు మాత్రమేనంటూ మెలిక**

**తిరుమల:** తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతిస్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి.దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు.

## వైసిపికి మరో నేత రాజీనామా

**రాజకీయాల నుంచి తప్పకున్న మాజీ ఐఎఎస్ ఇంతియాజ్**

**కర్నూలు:** ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూ వస్తున్నాయి.. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు.. ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది పార్టీని వీడారు.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. అయితే, తాజాగా వైసీపీ మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ వైసీపీకి రాజీనామా చేశారు.. అలాగే మొత్తం రాజకీయాలకే గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించారు.. గత ఎన్నికల్లో కర్నూల్ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఇంతియాజ్.. ఓటమి పాలయ్యారు.. అయితే, ఇప్పుడు ఇంతియాజ్ రాజీనామా లేఖ విడుదల చేశారు.. రాజకీయాలకు గుడ్ బై చెప్పాలని నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు.. కొన్ని నెలల క్రితం ప్రజాసేవే ధ్యేయంగా, ముఖ్యంగా కర్నూలు నగరంలో ఉన్న పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఐఏఎస్ సర్వీస్ నుండి వీఆర్ఎస్ తీసుకొని రాజకీయాల్లోకి రావడం జరిగింది. కర్నూలు నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం, ఎన్నికల ఫలితాలు మీ అందరికీ తెలిసిందే.. గత కొంత కాలంగా బంధుమిత్రులు శ్రేయోభిలాషులతో చర్చించ ఒక నిర్ణయానికి రావడం జరిగింది.. అదేమిటంటే.. రాజకీయ రంగం నుడి దూరంగా జరగటం.. రాజకీయాలకు దూరం అవుతున్నాను.. కానీ ప్రజాసేవ రంగానికి కాదు' అని పేర్కొన్నారు..ఇక, 'ఇప్పుడు ఒక రిటైర్డ్ ఏఐఎస్ అధికారిగా, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా మరియు సాహితీవేత్తగా ఒక మెరుగైన సమాజం కోసం, నా వంతు కృషి చేయటానికి సిద్ధంగా ఉన్నాను.. గత ఆరు నెలల కాలంలో నాకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి.. ముఖ్యంగా కర్నూలు నగర వాసులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.. రాబోయే రోజుల్లో సామాజిక అసమానతలను, రుగ్మతులను రూపుమాసేందుకు, పర్యావరణ కాలుష్యం తగ్గించేందుకు ఆ దిశగా పని చేసే స్వచ్ఛంద సంస్థలతో, వ్యక్తులతో పని చేయాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది..' అంటూ ఆ లేఖలో ఇంతియాజ్ పేర్కొన్నారు..

## మన్మోహన్‌కు సోనియా నివాళి

**ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి**
**నేడు ఎఐసిసి కార్యాలయానికి పార్థివదేహం**

**న్యూఢిల్లీ:**భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి.. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## ఎంపీడీవోపై వైసీపీ నేత దాడి.. ఆస్పత్రికి తరలింపు



అమరావతి : ఏపీలోని అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై వైసీపీ నాయకుడు ఒకరు దాడి చేసి గాయపరిచాడు. గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఎంపీపీ గది తాళాలు ఇవ్వాలని ఎంపీడీవోను కోరాడు. ఎంపీపీ లేకుండా గది తాళాలు ఇచ్చే ప్రసక్తే లేదని కరాఖండిగా చెప్పడంతో ఒక్కసారిగా అనుచరులతో కలిసి ఎంపీడీవోపై దాడి చేసి గాయపరిచాడు. ఘటనపై ఎంపీడీవో పోలీసులకు ( %ూశీశ్రీఱవ ఝుంవ%) ఫిర్యాదు చేయడంతో పోలీసులు సుదర్శన్‌రెడ్డి అరెస్టు చేశారు. గాయపడిన ఎంపీడీవోను పోలీసులు రాయచోటి ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **వాస్తవంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | అసలైన స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | గాదె లక్ష్మీ, గాదె కుమార్ & మొగిలి కనకయ్య/ MLAP0109002325/ కరీంనగర్ | తెలంగాణ, పిన్-505209, కరీంనగర్, పిఓ గోదావరిఖని, మారేడుపాక, స్వప్న ఫైర్ వర్క్స్ దగ్గర, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, జనగాన్ రెవెన్యూ గ్రామం, సంజయ్ గాంధీ నగర్ వద్ద సర్వే నెం. 600లో ఇ.నెం. 17-1-4/2 గల యావదాస్తి. | 22-11-2023 & Rs.6,08,607/- | 25-12-2024 |

తేది: 28 డిసెంబర్, 2024, ప్రదేశము: కరీంనగర్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఆర్థిక సంస్కరణల నేతకు జోహార్లు

## మన్మోహన్ సింగ్‌కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా, ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కించారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు.

**కీలక చట్టాలకు ఆధ్యులు...** 2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం.. 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం, భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందుచూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈకార్యక్రమంలోభీమదేవరపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ జక్కుల అనిల్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా , పిడిశెట్టి కనకయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్, ఆదరి రవీందర్ పొన్నాల మురళి ప్రెస్ కొమురయ్య, గూళ్ల పూర్ణచందర్, మాడు గుల గోపి, ఎదులాపురం తిరుపతి , గనబోయిన కొమురయ్య, దొండ ఐలయ్య చింతరాజు మండల మహేందర్ భాస్కర్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, శారద, అన్నపూర్ణ, స్రవంతి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోగుల శ్రీకాంత్ మండల ఉపాధ్య క్షులు చితుకూరి అనిల్ గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్, బొల్లంపల్లి రంజిత్, మాడుగుల అమర్, రోడ్డ అజయ్ కొమ్ముల రవీందర్ సిగ బాబు మేక వెంకన్న బొల్లంపల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


# మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి



**కరీంనగర్, డిసెంబర్ 27(నినాదం న్యూస్):** మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ మరణించడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నేడు కరీంనగర్ డిసిసి కార్యా లయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొం డూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై సుడా చైర్మన్ కోమ టిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ జెండాను సగం క్రిందికి దింపి అవనతం చేయడం జరిగింది.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రిస్టియన్ మైనార్టీ నేత బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ,మన్మోహన్ సింగ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి భారతదేశానికి తీరని లోటు, నష్టాలతో అస్తవ్యస్తంగా ఉన్న ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ఆర్థిక రంగాన్ని సుస్థిరపరిచిన మేధావి మన్మోహన్ సింగ్, ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది, విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించి ప్రొఫెసర్ గా ఆర్బిఐ గవర్నర్ గా హార్ధిక శాఖ మంత్రిగా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ఆ పదవులకు న్యాయం చేసిన గొప్ప వ్యక్తి. ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, వందరోజుల పని దినాలు, లాంటి ఎన్నో శాశ్వత ప్రయోజనాలు వారి హయాంలోనే రావడం జరిగింది, పరిశ్రమల స్థాపన కోసం సరళీకృత విధానాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి అంతటి మహోన్నతమైన నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరం. వారు అనుభవించిన నిరాడంబర జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, మన్మోహన్ సింగ్ కన్న కలలను సహకారం చేయడానికి పార్టీ శ్రేణులమైన మేమంతా కంకణ బద్దులమై పని చేస్తామని అన్నారు. వారి మృతి పట్ల ఏఐసీసీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పక్షాన ఏడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, వైద్యుల అంజన్ కుమార్, పులి అంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, హైమద్ అలీ, ముస్తాక్ అహ్మద్ ,వెన్న రాజ మల్లయ్య, నిహాల్ అహ్మద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్ను సింగ్, కలవల రామచందర్, వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ రామిడి రాజిరెడ్డి సిరిపురం నాగప్రసాద్ బాకార శివయ్య, బాల భద్ర శంకర్ లాయేక్ అమీర్, హసీనా, మాదాసు శ్రీనివాస్, దికొండ శేఖర్, కోడూరు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ వ్యక్తి మృతి

## హైదరాబాద్ బీజాపూర్ హైవే చేవెళ్ళ మీర్జాగూడ గేట్ వద్ద ఘటన



**చేవెళ్ళ డిసెంబర్ 27(నినాదం న్యూస్):** రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనచేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం అంగడిచిట్టంపల్లి గ్రామానికి చెందిన రాజ మల్లయ్య వయసు 58 రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. చేవెళ్ళ పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల పట్టణం నుండి స్వగ్రామం అంగడిచితంపల్లి వెళుతుండగా మీర్జాగూడ గేటు వద్ద వికారాబాద్ నుంచి చేవెళ్ళ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న రామస్వామి అతని భార్య మాదవి వస్తుండగా రెండు ఢీకొన్న ప్రమాదంలో రాజ మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మాధవికి తలపగలగా రామస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**జమ్మికుంట, డిసెంబర్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి డాక్టర్ మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందనీ, మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికి తీరని లోటని అన్నారు. మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా, మాజీ ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదనీ తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొచ్చి పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్ అని, ఆయన ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వారు అన్నారు. దేశం ఆర్థికంగా అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన మహనీయులు మన్మోహన్ సింగ్ అని ఆయన అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి జమ్మికుంట యూత్ కాంగ్రెస్ పక్షాన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పుదరి రేణుక శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, నాయకులు లింగరావు, ప్రశాంత్, సంపత్, అశోక్, అరవింద్, రాజేందర్, రాజు, సూర్య, రాజ్ కుమార్, జావిద్, అశ్రఫ్, సల్మాన్, సురేష్, వేణు,హరీష్, నాగ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ వేధింపులు

## పిహెచ్‌డి విద్యార్థి బలవన్మరణం - కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు



**హైదరాబాద్:**కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని వేధించడంతో మనస్తాపానికి గురైన దీప్తి ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కున్న ఘటన వివరాలిలా ఉన్నాయి. నాచారంలోని బాపూజీ నగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది. సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. 'నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్థోమత లేదు. నా మరణంతోనైనా నా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏడు నెలలుగా చంద్రబాబు ప్రజలకు షాక్

- సూపర్ సిక్స్ కాదు..
  సూపర్ షాక్ అన్నట్లుగా పాలన
- విద్యుత్ పోరుబాటకు భారీగా జనస్పందన
- మాజీమంత్రి కన్నబాబు వెల్లడి



కాకినాడ : గత ఏడు నెలలుగా చంద్రబాబు ప్రజలకు షాక్ ఇస్తున్నారని.. ఆరోగ్యశ్రీ ఉందా? లేదా? అనే పరిస్థితికి తీసుకువచ్చారంటూ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్సులిన్ కూడా లేని పరిస్థితి ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారని.. కొందర్ని తొలగించారని కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ కాదు.. సూపర్ షాక్ అన్నట్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. భుజాలపై మోసే సొంత మీడియా ఉండడమే చంద్రబాబు అదృష్టం. పేరులో ఉచితం తప్పా.. ఉచిత ఇసుక ఎక్కడా?. చంద్రబాబుకు ఇస్తున్న షాకులకు ఎవరూ మినహాయింపు కాదు. బాబు వస్తే తమకు స్వర్గం అనుకున్న మద్యం ప్రియులకు కూడా షాక్ ఇచ్చారు' అని కన్నబాబు దుయ్యబట్టారు. 'ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు ఇవాళ వైఎస్సార్‌సీపీ పోరుబాట దిగ్విజయంగా జరిగింది. విద్యుత్ భారం, మూడు డిమాండ్లను అధికారులకు వినతిపత్రం ద్వారా అందించాం. ఒక్క నెలలోనే ఆరు వేల కోట్లు విద్యుత్ ఛార్జీల రూపంలో వసూలు చేసే కార్యక్రమం జరుగుతుంది. ఇంకా ఎంత కాలం జగన్ నామ స్మరణం చేస్తారని చంద్రబాబును ప్రశ్నిస్తున్నాను. పచ్చి అబద్దాలను కూటమి ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టింది. చంద్రబాబు సర్కార్ ఎన్ని కుట్రలు చేసిన ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ పోరు ఆపదు.' అని కన్నబాబు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ అంటే వైఎస్సార్ గుర్తుకు వస్తారు. తొమ్మిది గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత వైఎస్ జగన్‌ది. రైతుల ఉచిత విద్యుత్ కోసం ఫీడర్లను ఆధునీకరించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు పట్ల ప్రజల ఆగ్రహం బయటకు వచ్చింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి' అని చంద్రబాబు సర్కార్‌ను కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు.

# ఫలించిన తెలంగాణ నేతల ఒత్తిడి

## సిఫార్స్ లేఖలు ఆమోదిస్తామన్న టిటిడి - వారంలో రెండురోజులు మాత్రమేనంటూ మెలిక



**తిరుమల :** తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు తీసుకోవడం లేదనే ప్రశ్నపై టీటీడీ ఈవో శ్యామల రావు గతంలో స్పందించారు. శ్రీవారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన సిఫారసు లేఖలు మాత్రమే అనుమతి స్తున్నామని స్పష్టత ఇచ్చారు. తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలు తీసుకువస్తే.. చెల్లుబాటు కావని స్పష్టమైంది. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్న చూపు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పలు ఘటనలు వరుసగా వెలుగులోకి వచ్చాయి.దీంతో తాజాగా టీటీడీ బోర్డు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని పునఃపరిశీలించింది. మిత్ర, సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదనుకుంది. బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. దీంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఇక తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు వారానికి రెండు సార్లు అనుమతిస్తారు.

Union Bank of India
**అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ
ఇ-మెయిల్ ఐడి: ubin0556009@unionbankofindia.bank

(రూల్ 8(1))
**స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 07.10.2024** ప్రకారము **రుణగ్రహీత: శ్రీమతి బంటు జయంతి,** ఇం.నెం. 8-3-191/305, వెంగళరావ్ నగర్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 26,06,869.86 (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఆరు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **23 డిసెంబర్, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు, సహ-రుణగ్రహీతకు మరియు చట్టబద్ధవారసులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **తేది: 30.09.2024 నాటికి రూ. 26,06,869.86 (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఆరు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే)** + దానిపై భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చుల క్రింద వర్తించును.

రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, వెంగళరావు నగర్ కాలనీ వద్ద 80.67 చ॥గ॥లు లేదా 67.43 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఇంటి నెం. 37/డి, ఎం.సి.హెచ్.నెం. 8-3-191/305 కలిగినది (గ్రౌండ్ & మొదటి అంతస్తులతో కలిగి ఉన్నది) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఇం.నెం. 58/డి, **తూర్పు:** ఇం.నెం. 38/డి, **పడమర:** ఇం.నెం. 36/డి.

**తేది: 23.12.2024**
**ప్రదేశం: హైదరాబాద్**
చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

AMBIT Finvest Pragati ke partner
**AMBIT FINVEST PRIVATE LIMITED**
కార్పొరేట్ ఆఫీస్: కనకియా వాల్ స్ట్రీట్, 5వ అంతస్తు, ఎ 506-510, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి - 400093

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని ("రూల్స్") నిబంధనల క్రింద. రూల్ 3తో చదువబడు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకొంటూ, **అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసినారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీసును నివారిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా నమ్ముతున్నారు. అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీసులు అతికించడం మరియు ప్రచురణ ద్వారా దానిని అందజేయుచున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ తెలుపబడినవి :

| రుణగ్రహీత(ల) పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
|---|---|
| 1. సామిక్ న్యాచురల్ ఫుడ్స్ 2. అయాజ్ మహమూద్ 3. మహమూద్ అలీ 4. అతిఫ్ మహమూద్ 5. ఆబీన్ సుల్తానా రుణ ఖాతా నం.లు **HYD000000074239** | తేది: 19.12.2024. తేది: 18.12.2024 నాటికి రూ. 49,49,842.04/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై రెండు మరియు పైసలు నాలుగు మాత్రమే) |

**తనఖాపెట్టిన స్థిరాస్తి/ స్థిరాస్తుల వివరణ:** హైదరాబాద్-500008, హకీంపేట, టోలిచౌకి, కాబా హాస్పిటల్ ప్రక్కన, బక్తవార్గుడ వద్ద 200 చ.గ.ల విస్తీర్ణము, ఎంసిహెచ్ నెం. 9-4-62/109 గల ఇంటి ఆస్తి యావత్తు, సదరు ఆస్తి సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** పొరుగువారి ఆస్తి, **ఉత్తరం:** పొరుగువారి ఆస్తి, **దక్షిణం:** పొరుగువారి ఆస్తి.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను పాటించాల్సిందిగా మరియు అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ, ఆలస్య చెల్లింపు జరిమాన, బౌన్స్ చార్జీలు, ఖర్చులు, వ్యయాలు మొదలైన వాటితో పాటు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా సూచించడమైనది. **AFPL** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం వద్ద రుణగ్రహీత(ల)చే తనఖాపెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(ల) అయిన [illegible] ఆస్తి(ల)ను విడిపించుకొనుటకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించమని రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కు తదుపరి **AFPL** వ్రాత పూర్వక ముందస్తు సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా (సాధారణ వ్యాపార లావాదేవీలు కాకుండా) వాటిని బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన దానిని పాటించకపోతే చట్టంలోని సెక్షన్ 29 క్రింద అది శిక్షించతగు నేరమౌతుంది. డిమాండ్ నోటీసు(ల) కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే వాటిని దిగువ సంతకందారు నుండి కార్యాలయ దినమున పనివేళలలో తీసుకోవచ్చును.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 28.12.2024
సం/- ప్రశాంత్ ఓహల్, అధీకృత అధికారి, అంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్** భారత ప్రభుత్వ రంగ సంస్థ — Syndicate
**నారపల్లి బ్రాంచ్ డిపి కోడ్: 13317**
రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్, ఫోన్: 040-23208655/ 8332940061
ईमेल / Email : rohyd3rec@canarabank.com

**అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)లోని నిబంధనలను చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా వాటిని **కెనరా బ్యాంక్, నారపల్లి బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకొని **కెనరా బ్యాంక్, నారపల్లి బ్రాంచ్** వారికి చెందిన బకాయి మొత్తం **తేది: 24.12.2024** నాటికి ఒప్పంద బకాయిలు రూ. **17,82,814.62** (రూపాయలు పదిహేడు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల పద్నాలుగు మరియు పైసలు అరవై రెండు మాత్రమే)లను అడప దుర్గా దేవి & అడప వీర కృష్ణతేజ వారి నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా వుందో, ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే ప్రాతిపదికన **తేది: 29.01.2025**న అమ్మబడును.

**ఆస్తి కొరకు రిజర్వు ధర: రూ.58,72,000/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే) మరియు బయానా రూ.5,87,200/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందలు మాత్రమే). బయానాను 28.01.2025న ఉ.11.00 గం.లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను.**

**ఆస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.710 & 711ఎ లోని మొత్తం 306 చ.గ.ల విస్తీర్ణములో 188 చ.గ.ల విస్తీర్ణము గల భూమి ప్లాట్ నెం. 388 మరియు 118 చ.గ.ల విస్తీర్ణము గల భూమి ఓపెన్ ప్లాట్ నెం.380 లలో గృహము [illegible]

[illegible]

ఇ) రూ. **50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే)** కంటే పైబడిన అమ్మకం రాబడుల కొరకు విజయవంతమైన బిడ్డరు అమ్మకం రాబడులపై 1% రేటు వంతున టిడిఎస్ చెల్లించవలెను మరియు బ్యాంక్‌కు టిడిఎస్ సర్టిఫికెట్ యొక్క ఒరిజినల్ రిసీప్ట్‌ను దాఖలు చేయవలెను.

తేది: 24.12.2024,
ప్రదేశం: హైదరాబాద్
కెనరా బ్యాంక్, అధీకృత అధికారి, నారపల్లి బ్రాంచ్

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు 4రోజులు బంద్

**జమ్మికుంట, డిసెంబరు 27 (నినాదం న్యూస్)** తెలంగాణ గ్రామీణ బ్యాంకు లావాదేవీలు నాలుగు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేస్తున్నట్లు బ్యాంక్ అధికారులు ప్రకటనలో తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలను తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో విలీనం చేస్తూ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేస్తున్న కారణంగా డిసెంబర్28 నుండి 31వరకు ఆన్లైన్, ఏటీఎం మొబైల్ బ్యాంకింగ్ యూపీఐ సేవలు అంతరాయం కలుగుతాయని తెలిపారు.మళ్ళీ 2025 జనవరి 1నుండి బ్యాంకు లావాదేవీలు యధావిధిగా అందుబాటులో ఉండనున్నాయి..బ్యాంకు ఖాతాదారులు, ప్రజలు సహకరించాలని కోరారు..



## పివి దార్శనికతకు ప్రతిరూపం మన్మోహన్ సింగ్ !

సంపాదకీయం

పివి ప్రధాని కాకుండా ఉండివుంటే భారతదేశ గతి మరోలా ఉండేది. ఇప్పటిలా దేశం పరుగెత్తేది కాదేమో. ఆర్థిక సంస్కరణలతో దేశానికి పునాది వేసిన పివి...తన కార్యాచరణ కోసం నిపుణులైన వారిని ఆనాడు ఎంపిక చేసుకున్నారు. అలా ఎంపిక చేసుకున్న వారిలో అగ్రగణ్యులు మన్మోహన్ సింగ్. ఆర్థిక సంస్కరణ లకు బీజం వేయాలన్న లక్ష్యంతో పివి చాల లోతుగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆనాడు ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని కూడా కాదని ఆర్థిక శాఖను ఏరికోరి మన్మోహన్ సింగ్‌కు కట్టబెట్టారు. తన ప్రణాళిక మేరకు మన్మోహన్ మాత్రమే పనిచేయగల సమర్థుడని పివి నమ్మారు కాబట్టే ఆర్థిక సంస్కరణల రథం పరుగెత్తింది. ఆర్‌బిఐ గవర్నర్‌గా మాత్రమే..పెద్దగా ఎవ్వరికీ గుర్తింపులేని మన్మోహన్ ఆనాడు పివి కేబినేట్‌లో చేరడంతో ఆయన ప్రతిభ కూడా బయటపడిరది. పివి ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది. విదేశీ బ్యాంకుల్లో బంగారం కుదువబెట్టారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఇవన్నీ బాగా ఆకళింపుచేసుకున్న నేతగా పివి నరసిహారావు ముందుగా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలన్న సంకల్పంతో తన కార్యాచరణను ప్రారంభించారు. అలా పివి తనకు చేదోడువాదోడుగా, రాజకీయ మకిలి అంటని మన్మోహన్‌ను ఎంచుకోవడం ఓ పెద్ద మైలురాయిగా చెప్పుకోవాలి. అలా పివి మార్గనిర్దేశనంలో మన్మోహన్ ఆర్థికమంత్రిగా తనవంతు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఆ సంస్కరణలే నేటికీ మనకు అన్నం పెడుతున్నాయి. పివి తీసుకుని వచ్చిన సంస్కరణలను ఆనాడు అంతా వ్యతిరేకించి నా.. ఇవాళ మనమంతా విదేశాల వైపు చూడగులుగుతున్నా..విదేశీ చదువులకు వెళుతున్నా, విదేశీ వస్తువులను కొనగలుగుతున్నా..అందుకు ఆనాటి సంస్కరణలే బీజం వేశాయి. అలా తొలిసారి మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా 1991లో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆధునిక భారత్ వైపు అడుగులు వేయించిన 1991 బడ్జెట్‌పై మన్మోహన్ సింగ్‌కు సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ముఖ్యంగా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరలను పెంచడం చాలామంది ఎంపీలకు మింగుడు పడలేదు. కానీ, మన్మోహన్ మాత్రం ఆ వ్యతిరేకతను చాలా సున్నితంగా స్వీకరించారు. ఇదంతా ఆనాటి ప్రధానిగా పివి అంతరంగం నుంచి వచ్చిన నిర్ణయం. అందుకే నాటి ప్రధాని పీవీ నరసింహారావు కూడా సభ్యులను ఒప్పించే భారం మన్మోహన్ పై వేసి మౌనంగా ఉండిపోయారు. ఈనేపథ్యంలో మన్మోహన్ తోటి సభ్యులను ఒప్పించి.. మెప్పించి ముందడుగు వేశారు. ప్రధానిగా పీవీ నరసింహారావు బాధ్యతలు చేపట్టగానే.. ఆర్థికమంత్రిగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేశారు. ఈ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎట్టకేలకు ఆయన 1991 జులై 24న గతంలో ఎప్పుడూ చూడని, భారత్ తలెత్తుకుని ముందుకు సాగేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. తన బడ్జెట్‌లోని వివిధ అంశాలను మన్మోహన్ ఆనాడు మీడియాకు స్పష్టంగా వివరించారు. దానిని 'బ్జడెట్ విత్ హ్యూమన్ ఫేస్'గా అభివర్ణించారు. తీవ్ర విమర్శల మధ్య కూడా ఎరువులు, పెట్రోల్, ఎల్‌పీజీ ధరల పెంపును సమర్థించారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో వచ్చిన అసంతృప్తిని నాటి ప్రధాని నరసింహారావు గమనించి.. ఆగస్టు1న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ మీటింగ్ ఏర్పాటుచేశారు. ఎంపీలు తమ ఆగ్రహం, అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కేందుకు అవకాశం ఇచ్చారు. వాటిని మన్మోహన్ నేరుగా ఎదుర్కొని సమాధానం చెప్పేలా నరసింహారావు మౌనంగా ఉన్నారు. ఈ సమావేశం 2, 3 తేదీల్లో ఇది సుదీర్ఘంగా కొనసాగింది. వాటిల్లో కూడా ప్రధాని పాల్గొన్నారు. ఈసందర్భంగా మన్మోహన్‌కు కేవలం మణిశంకర్ అయ్యర్, నాథూరామ్ మిర్ధా నుంచి మాత్రమే మద్దతు లభించింది. ఇది రాజీవ్‌గాంధీ ఆకాంక్షలకు తగినట్లు ఉందని నాడు అయ్యర్ వర్ణించారు. సభ్యులను శాంతపర్చేందుకు నాడు మన్మోహన్ ఎరువుల ధరల్లో స్వల్ప తగ్గింపును చేశారు. ఎల్‌పీజీ, పెట్రోల్ ధరల్లో మాత్రం రాజీ పడలేదు. మొత్తం మీద అన్ని పక్షాలను శాంతపరుస్తూనే.. ఎరువుల ధరలపై నియంత్రణ తొలగింపును కొనసాగించ గలిగారు. వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన జులై నాటికి భారత విదేశీ మారకద్రవ్యం పూర్తిగా అడుగం టింది. దీంతో ఆ నెల ఆర్‌బీఐ తన వద్ద ఉన్న 41 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వద్ద కుదవపెట్టి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చుకొంది. ఇది కూడా కొన్నాళ్లు మాత్రమే దేశ అవసరాలు తీర్చగలదు. దీంతో పీవీ–మన్మోహన్ జోడీ వ్యతిరేకతను ఎదురీది దేశాన్ని సంక్షోభ సుడిగుండం నుంచి ఒడ్డుకు చేర్చింది. అలా ఒక్కో సంస్కరణతో ఆర్థికంగా భారత్‌ను బలోపేతం చేయడంతో పాటు..దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అతిపెద్ద కార్యక్రమం సాగింది. ఇవాళ మారుమూల గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నత చదువులకు విమానా లెక్కి వెళుతున్నారంటే అందుకు ఆనాటి ప్రధాని పివి దార్శనికత కారణం. ఆయన ఇచ్చన వెసలుబాటుతో మన్మోమన్ సింగ్ ఆర్థికరంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాల కు శ్రీకారం చుట్టారు. యూపీఏ హయాంలో 2004 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో విపక్షాలు ఆయన్ను 'మౌన ప్రధానమంత్రి' అంటూ విమర్శలు చేశాయి. ప్రధానంగా నేటి ప్రధాని మోడీ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసి మౌనముని అంటూ విమర్శించారు. ఆర్థిక దివాళ అంటూ విమర్శలు చేశారు. అయితే మన్మోహన్ పదేళ్ల కాలం నాటి ఆర్థిక వ్యవస్థకు, నేడు మోడీ అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థ తీరును పరిశీలిస్తే మనమంతా ఎక్కడ ఉన్నామో గమనించవచ్చు. ధరల పెరుగుదల, జిఎస్టీ పేరుతో పన్నుల భారం వంటివన్నీ చూస్తున్నాం. కానీ మన్మోహన్ కాలంలో జిడిపికి నేటి జిడిపికి తేడా గమనించవచ్చు. దోర్యల్బణం, ధరల పెరుగుదల, పెట్రో ధరల సవారీ, నిరుద్యోగం, డాలర్ మారకం రేటు అన్నీ గమనిస్తే..మన్మోహన్ ఆర్థిక విధానాలు ఎంత బాగున్నాయో అర్థం చేసుకోవచ్చు. కానీ వీటిని అర్థం చేసుకోని వారు ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారిలో ఒకరు ప్రధాని మోడీ, రెండోవారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాత్రమే. కాంగ్రెస్‌లో ఉన్నా మన్మోహన్ ఏనాడూ ఆర్థిక విధానాల నుంచి పక్కకు తొంగిచూడలేదనడానికి ఇదే నిదర్శనం. పివి– మన్మోహన్ నిర్ణయాలను పరికిస్తే నేటి మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దిగదుడుపే.



మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు
సమాచారహక్కు చట్టం...ఉపాధి హామీ
విశిష్ట గుర్తింపు కార్డు ఆధార్‌కు శ్రీకారం

# మన్మోహన్ హయాంలో చారిత్రక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, నినాదం:**
మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ భారత ఆర్థిక విధానాలపై చెరగని ముద్ర వేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. ప్రధానిగా పదేళ్లు సేవలందించిన ఆయన దేశ చరిత్రలో ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు. దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. దేశానికి సరికొత్త దశ, దిశ చూపిన ప్రధానిగా చరిత్రలో నిలిచిపోయారు.2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మొదటి పర్యాయంలోనే దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ఠ గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. మన్మోహన్ సింగ్ పాలనాకాలంలోనే దేశంలో 3జీ, 4జీ సేవల ప్రారంభంతో మొబైల్ సాంకేతిక విప్లవం ఊపందుకుంది. ప్రైవేటు పాఠశాలల్లోనూ కొందరు పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునేలా నిబంధనలు రూపొందించింది. సామాన్యుడి చేతికి పాశుపత్రాస్త్రంలాంటి సమాచార హక్కును అందించింది. దేశంలో 3 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత మన్మోహన్ ప్రభుత్వానికే దక్కుతుంది. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు, ఉపాధి హామీ పథకం ప్రారంభం వంటి ఎన్నో కీలక పరిణామాలు ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే చోటుచేసుకున్నాయి. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడిరది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ ఎక్కడా వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.

# మౌనమే మన్మోహన్ సమాధానం

### విమర్శలకు..పనితనంతో జవాబు
### చరిత్రే తనను గుర్తిస్తుందని ఆనాడే వెల్లడి

**రాజకీయాల మకిలి అంటని మహానేత మన్మోహన్ సింగ్. అందుకే యూపిఎ హయాంలో పదేళ్లు ప్రధానిగా ఆయన ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా భరించారు. మౌనముని అంటూ అంతా హేళన చేసినా పల్లెత్తు మాట కూడా మాట్లాడే వారు కాదు. తన పని చేసుకుంటూ ముందుకు వెళ్లడం మాత్రమే ఆయనకు అలవాటు. ఓరకంగా చెప్పాంటే పివి సాన్నిహిత్యంతో ఆయన కూడా తక్కువ మాట్లాడడం..ఎక్కువ పని చేయడం అన్నది అలవాటు చేసుకున్నారేమో.**

అయితే పదవిలో ఉన్నంతకాలం ఆ విమర్శలపై మౌనంగానే ఉన్న ఆయన ఒక పుస్తకం రూపంలో వాటికి కౌంటర్ ఇచ్చారు. 2018లో 'ఛేంజింగ్ ఇండియా'పుస్తకాన్ని విడుదల చేశారు. ఆర్థికవేత్త స్థాయి నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన తన ప్రయాణాన్ని ఆ పుస్తకంలో వివరించారు. దాని విడుదల సందర్భంగా మన్మోహన్ సింగ్ మాట్లాడారు. 'నేనో మౌన ప్రధానినంటూ ప్రజలు కొందరు నన్ను పిలుస్తుండేవారు. ఈ పుస్తకం వారికి సమాధానం ఇస్తుంది. మీడియా ముందు మాట్లాడటానికి భయపడే ప్రధానిని కాను. నేను తరచూ ప్రెస్‌తో మాట్లాడుతుంటాను. విదేశీ పర్యటనను పూర్తి చేసుకొని తిరిగొచ్చేప్పుడల్లా మీడియా సమావేశంలో పాల్గొనేవాడిని. వాటన్నింటి గురించి పుస్తకంలో వివరించాను' అని ఆ సందర్భంలో విమర్శకులకు తనదైన రీతిలో బదులిచ్చారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం నిన్న రాత్రి మరణించారు. న్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. దేశ ప్రధానిగా విశేష సేవలు అందించిన ఆర్థికవేత్త, సంస్కరణలవాది మన్మోహన్‌సింగ్ మృతి దేశంలో విషాదం నింపింది. గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఆయన మరణవార్త తెలిసిన వెంటనే అందరూ టీవీలకు అతుక్కుపోయారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చెక్కిన శిల్పమే మన్మోహన్ సింగ్. 1991 నుంచి 1996 వరకు దేశ ప్రధానిగా పీవీ పనిచేసిన పుడు ఆర్‌బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రతిభను గుర్తించి ఆర్థికశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణలు చెబుతుంటారు. అలా మన పీవీకి గురువుకు తగ్గ శిష్యుడిగా మన్మోహన్‌సింగ్ పేరు తెచ్చుకున్నారు. మాటలు లేవు.. మాట్లాడేది లేదు.. చేయాల్సిన పనులు చేసుకుంటూ వెళ్లే మౌనమునులుగా వీరు దేశ సేవలో తరించారు. జీవితాంతం వివాద రహితుడిగా మన్మోహన్ మౌనంగానే సమాధానం ఇచ్చేవారు. తనపై విమర్శలను పెద్దగా పట్టించుకోకుండా తనపని తనంతో జవాబు ఇచ్చేవారు.అందరికంటే ఈ చరిత్రే నాపై దయ చూపుతుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదేళ్లక్రితం అన్న మాటలివి. ఇప్పుడు అవి నిజమని నిరూపించి వెళ్లిపోయారని అన్నారు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్. మన్మోహన్ సింగ్ మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రధానిగా చివరి మీడియా సమావేశంలో ఆయన అన్న మాటలను గుర్తుచేసుకున్నారు. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా' అని 2014లో మన్మోహన్ సింగ్ అన్నారు. సరిగ్గా పదేళ్ల తర్వాత ఆ మాటలు నిజమని ఇప్పటికే నిరూపించారని శశిథరూర్ రాసుకొచ్చారు. 2014 జనవరి 3న నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో జాతీయ మీడియా విలేకరి ఒకరు ఆయనను ఓ ప్రశ్న అడిగారు. 'కొన్ని సందర్భాల్లో మీరు పని చేయడానికి నిరాకరించారని, మీ మంత్రులను నియంత్రించుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై మీ స్పందన ఏంటని మన్మోహన్‌ను ప్రశ్నించారు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'సమకాలీన మీడియా లేదా పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీల కంటే ఈ చరిత్ర నాపై దయ చూపుతుందని నేను నిజాయతీగా నమ్ముతున్నా. క్యాబినెట్ వ్యవస్థలో జరిగే అన్ని విషయాలను నేను బయటపెట్టలేను. సంకీర్ణ పాలనలో నెలకొనే పరిస్థితులు, ఇబ్బందులను దాటుకొని నేను చేయగలిగినంత ఉత్తమంగా పనిచేశానని బదులిచ్చారు. అయితే మన్మోహన్‌ను పదేపదే విమర్శించిన మోడీ మాత్రం.. ఇప్పుడు ఎన్ని విమర్శలు వచ్చినా మౌనంగా ఉండడం గమనించవచ్చు.



### మన్మోహన్‌తో విడదీయరాని బంధం
### ఇరుదేశాల బంధం బలోపేతం
### అగ్రరాజ్యం అమెరికా నివాళి

ప్రముఖ ఆర్థికవేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపం వ్యక్తం చేసింది. యూఎస్–భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేయడంలో మన్మోహన్ సింగ్ గ్రేట్ ఛాంపియన్ అని కొనియాడిరది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలలో భారత్, అమెరికా మధ్య అధునాతన సంబంధానికి పునాది వేయడంలో డాక్టర్ సింగ్ సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 'మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందుకు భారతదేశ ప్రజలకు యునైటెడ్ స్టేట్స్ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తోంది. యూఎస్––భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపర్చిన వారిలో మన్మోహన్ సింగ్ ఒకరు. భారత దేశ అభివృద్ధికి ఆయన గొప్ప పునాదులు వేశారు. యుఎస్–ఇండియా పౌర అణు సహకార ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మన్మోహన్ సింగ్ కీలకంగా వ్యవహరించారు. ఈ ఒప్పందం భారత్ అమెరికాల మధ్య బంధాన్ని మరింత దృఢంగా చేసింది. ఆర్థిక సంస్కరణలతో భారత వేగవంతమైన ఆర్థిక వృద్ధికి దోహదపడిన మన్మోహన్ సింగ్ ఎప్పటికి గుర్తు ఉండిపోతారు. ఇండియా, యునైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం కోసం కృషి చేసిన మన్మోహన్ సింగ్ అంకితభావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటాం' అని పేర్కొన్నారు. సరికొత్త ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశ, దశ చూపిన ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను ఈ చరిత్ర ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది. ఇక, ఆయన హయాంలో అమెరికాతో జరిగిన అణుఒప్పందం పెను సంచలనమే..! కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వచ్చినా దానిపై ఆయన ధైర్యంగా ముందుకెళ్లారు. తన మైనార్టీ ప్రభుత్వానికి వామపక్షాలు మద్దతు ఉపసంహరించుకొని హెచ్చరికలు జారీ చేసినా వెరవకుండా 2008లో అగ్రరాజ్యంతో అణుఒప్పందం చేసుకున్నారు. అందుకేనేమో.. నాటి అమెరికా అధ్యక్షుడు ఒబామా కు ఈయనంటే ప్రత్యేక అభిమానం. ఈ ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత కెనడాలోని టొరంటో వేదికగా జీ20 సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఒబామా మాట్లాడుతూ మన్మోహన్‌పై ప్రశంసలు కురిపించారు. 'ప్రధాని చెబితే ప్రజలు తప్పకుండా వింటారనే మాటను మీరు నిజం చేశారని ఈ వేదికపై నుంచి నేను బలంగా చెబుతున్నా' అని ప్రశంసించారు. ఆ తర్వాత తాను రాసిన 'ఎ ప్రామిస్డ్ ల్యాండ్' పుస్తకంలోనూ మన్మోహన్ గురించి ఒబామా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన నిజాయతీపరుడు అని అభివర్ణించారు. భారత ప్రజల శ్రేయస్సు, ఆర్థిక సంస్కరణల కోసం ఆయన నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. తన సంస్కరణ లతో ఎంతోమందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. తెలివైన, ఆలోచనాత్మక మైన, కపటం లేని నిజాయతీతో కూడిన వ్యక్తిత్వం మన్మోహన్ సొంతమని కొనియాడారు. 1998లో భారత్ పోఖ్రాన్ 2 అణుపరీక్షలు నిర్వహించింది. దీనిపై అప్పట్లో అగ్రరాజ్యం ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ మనపై పాక్షిక ఆంక్షలు విధించింది. అయితే, అమెరికాతో మన్మోహన్ చేసుకున్న అణుఒప్పందం తర్వాత భారత్‌పై ఉన్న ఈ ఆంక్షలు తొలగిపోయాయి.

# ఆర్థిక విధానాలపై మన్మోహన్‌ది చెరగని ముద్ర

### బలమైన దేశంగా నిలబడేలా చర్యలు

న్యూఢిల్లీ :
భారత ఆర్థిక విధానాలపై మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా, ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలతో ఆధునిక ప్రపంచంలో భారత్‌ను ఒక బలమైన ఆర్థిక శక్తిగా నిలబడేలా చేశారు. సమయం వచ్చినప్పుడు ఏ శక్తీ ఆపలేదు. ప్రపచంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా అవతరించడం అన్నది అలాంటి ఆలోచనే అని నేనీ సభకు చెప్పాలనుకుంటున్నా అంటూ 1991లో కేంద్ర ఆర్థిక మంత్రిగా తొలి బడ్జెట్ ప్రసంగంలో ఆయన చేసిన వ్యాఖ్యలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆర్థిక వ్యవస్థను సరళీకరించి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేసిన మన్మోహన్ సింగ్ మన పీవీ నరసింహా రావు చెక్కిన శిల్పమే. విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. 1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్న మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థిక మంత్రిని చేశారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేసే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు. 1992లో పీవీ, మన్మోహన్‌సింగ్ కలిసి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయని ఆర్థిక రంగ నిపుణలు చెబుతుంటారు. 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారు. పైకి మృదుస్వభావిలా కనిపించినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల్లో అత్యంత కఠినంగా వ్యవహరించారు మన్మోహన్ సింగ్. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం–అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు మన్మోహన్ సింగ్. భారతదేశం ప్రపంచ అణు మార్కెట్లోకి ప్రవేశించడానికి, ఇంధన సంక్షోభాన్ని అధిగమించడానికి ఈ ఒప్పందం దోహదపడిరది. యూపీఏ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతిచ్చిన లెఫ్ట్ పార్టీలు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. మద్దతు ఉపసంహరించుకున్నాయి. అయినా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదు. అవసరమైతే ప్రధాని పదవికి రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమయ్యారు.



### ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు
# మంచిరోజులు

**టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి**

గుంటూరు : ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితో లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.

# విద్యుత్ ఛార్జీలపై వైసిపి వీధిపోరాటం

◆ కూటమి ప్రభుత్వం హామీని మరచిందని విమర్శలు ◆ సింఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లపై రోజా రుసరుస

**అమరావతి**: విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది.. రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు.. ఇలా పలు రకాలుగా ఆందోళన నిర్వహించారు.. ఊరూవాడ అధికార కూటమిపై విమర్శలు గుప్పిస్తూ ఆందోళనకు దిగారు. పలుచోట్ల ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. పార్టీ ముఖ్య నేతలు ఆందోళనల్లో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, పెంచడంపై నేతలు మండిపడ్డారు. ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ఛార్జీలు అంటూ ప్లకార్డులతో నిరసలను తెలిపారు. ఎక్కడిక్కడ ప్రజలు భారీ సంఖ్యలో వైసిపి ఆందోళనలో పాల్గొన్నారు. విద్యుత్ ఛార్జీలపై ఇచ్చిన మాట కూడా మరిచిపోయి ఆరు నెలల్లోనే రూ.15,485.36 కోట్ల బాదుడుకు తెర తీశారు. వాటిలో ఇప్పటికే నవంబరు బిల్లులో రూ.6 వేల కోట్లు వేయగా, వచ్చే నెల నుంచి మరో రూ.9,412 కోట్ల బాదుడుకు సిద్ధమయ్యారు. అలా ప్రజల నడ్డి విరుస్తున్నారు. దీంతో విద్యుత్ గృహ వినియోగదారులపై 25 నుంచి 55 శాతం వరకు అదనపు వడ్డన చేస్తున్నారు. ఎంత దారుణం అంటే.. ఇది శీతాకాలం. అంటే విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడే ఇంత భారం మోపితే, ఇక వేసవి కాలంలో విద్యుత్ వాడకంపై ఎంత భారం పడుతుందో అర్థం కావడం లేదు. ఆనాడు జగన్ ఎస్సీ, ఎస్టీల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఇచ్చిన ఉచిత విద్యుత్‌ను దూరం చేసింది. బిల్లులు చెల్లించాల్సిందే నంటూ వారిని వేధిస్తోంది. ఇప్పుడు తాజాగా అన్ని వర్గాలపైనే విద్యుత్ ఛార్జీల కొరడాను ఝుళిపిస్తోంది. ప్రస్తుతం దాదాపు 195 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయలేక రాష్ట్రవ్యాప్తంగా సగటున 2 నుంచి 3 గంటల పాటు కోత విధిస్తున్నారు. వాడకం ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో అనధికారికంగా కోతలు అమలు చేస్తున్నారు. అయినా అధికారిక నివేదికల్లో విద్యువిత్ లోటు, కోతలు లేవంటూ బుకాయిస్తువిన్నారు. నిజానికి గతేడాది కంటే విద్యుత్ డిమాండ్ 1.17 శాతం తక్కువగా ఉన్నా, అది కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతోంది. అదే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిండు వేసవిలోనూ, బొగ్గు సరఫరా సంక్షోభంలోనూ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని నేతలు వివరించారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విరుచుకుపడ్డారు.. ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని దుయ్యబట్టారు.. ఇక, విద్యుత్ ఛార్జీలపై పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ఏమైందని అంటూ నిలదీశారు.. అసలు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతూ పోతుంటూ.. డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ అసలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.. ఏదేమైనా పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు పోరాటం ఆగదని మాజీ మంత్రి ఆర్కే రోజా స్పష్టం చేశారు.. వైసీపీ



అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచం.. వీలైతే తగ్గిస్తాం.. అంతేకాదు.. ప్రజల దగ్గర నుంచే విద్యుత్ కొనుగోలు చేస్తామని చంద్రబాబు మాట్లాడారు.. కానీ, నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపిన భారంతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇక, విద్యుత్ ఛార్జీలు పెంచం.. పెంచితే ఒప్పుకోమన్న పవన్ కల్యాణ్.. ఈ రోజు ఎందుకు ఆపలేకపోతున్నారు.. ఎందుకు సీఎంను నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు రోజా.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచిరోజులు

### టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి



**గుంటూరు** : ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలకు మంచి రోజులు వచ్చాయని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడిని గుడిలో లింగాన్ని సైతం మింగేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు తిరుమల స్వామివారి దేవస్థానంలో పరకామణి చోరీ సంఘటన నిదర్శనమని భాను ప్రకాశ్ ఆరోపించారు. భక్తులు సమర్పించే కానుకలను పరకామణి నుంచి దొంగిలించిన వ్యక్తితోలోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కొందరు పెద్దలు టీటీడీకి చెందిన వందల కోట్ల రూపాయలతో జేబులు నింపుకున్నారని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమలలో దోపిడీపై విచారణ కోసం ఏపీ డీజీపీని కలవబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం దేవాలయాల వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయాలు, విగ్రహాలపై దాడులు పెరిగాయని ఆయన మండిపడ్డారు. పలు ఆలయాలకు చెందిన రథాలను సైతం కాల్చివేసిన ఘటనలు వెలుగు చూశాయని భాను ప్రకాశ్ ధ్వజమెత్తారు. తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో టీటీడీ నిధులను దారి మళ్లించే ప్రయత్నం చేశారని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో ఏ దేవాలయం నుంచి కూడా ఒక్క రూపాయి నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించకూడదని ఆయన డిమాండ్ చేశారు. మన హిందూ ఆలయాలను మనమే కాపాడుకోవాలని భాను పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి విజయవాడలో జనవరి 5న జరిగే శంఖారావం కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణకు తీర్మానం చేయనున్నట్లు భాను ప్రకాశ్ వెల్లడించారు.

## వైకుంఠ ద్వార దర్శనాలకు మాత్రమే అనుమతి



తిరుమల: జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించింది. భక్తులకు కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులు తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి కోరారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్‌ఆర్‌ఐ, మొదలైన విశేష దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని, వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో ప్రతి రోజూ 3.50 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని అన్నారు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవాలన్నారు.

## విద్యుత్ పెంచిన వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు

### జగన్‌ది పిచ్చి తుగ్లక్ వైఖరి - మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి:**రాష్ట్రంలో కరెంట్ చార్జీల పెంపుపై వైసీపీ చేస్తున్న ధర్నాపై ఏపీ మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నేతలనే నిరసన చేయడం సిగ్గు చేటు అంటూ విమర్శలు గుప్పించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్షా 30 వేల కోట్ల రూపాయల భారాన్ని మోపిన జగన్ ఇప్పుడు చిలకపలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. యూనిట్‌కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌కు బదులు 8 నుంచి 14 రూపాయల వరకు కొనుగోలు చేసి ప్రజలపైన జగన్ రెడ్డి మోయలేని భారాన్ని మోపారన్నారు. సోలార్, విండ్ ఎనర్జీ పీపీఎలను రద్దు చేసి రాష్ట్రానికి 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశారని విమర్శించారు. 2022 నుంచి 2024 వరకు రెండేళ్ల కాలానికి రూ.17 వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీలను పెంచాలని అనాడే జగన్ సర్కార్ ఆమోదించిందన్నారు. ఆ ట్రూ అప్ ఛార్జీలనే రెండేళ్ల పాటు పెంచకుండా ప్రస్తుతం డిసెంబర్ నుంచి అమలు చేయాలంటూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. తాను పెంచాలని సూచించిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా తానే పోరాటం చేయడం పిచ్చి తుగ్లక్ జగన్‌కు మాత్రమే చెల్లిందంటూ మంత్రి సత్యప్రసాద్ విరుచుకుపడ్డారు.

**జగన్ కొత్త డ్రామాలకు తెర: ప్రత్తిపాటి**

పల్నాడు జిల్లా: ప్రజల చేతిలో క్షవరం అయినా జగన్ రెడ్డికి, వైసీపీ నేతలకు తత్వం బోధపడలేదని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా జగన్ రెడ్డి, అతడి టీమ్ పద్ధతి మార్చుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజల మద్దతు చూసి ఓర్వలేక జగన్ కొత్త డ్రామాలకు తెరలేపారన్నారు. ప్రస్తుతం ప్రజలపై పడిన విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతి , అత్యాశల వల్లే అని వ్యాఖ్యలు చేశారు. తన పాలనలో జగన్ రాష్ట్ర విద్యుత్ రంగానికి చేసిన నష్టం రూ. 1,29,503 కోట్లు అని తెలిపారు. ఐదేళ్లలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజల నడ్డివిరిచి మరీ జగన్ రూ.32,166 కోట్లు. దండుకున్నారన్నారు. తన పాలనలో జగన్ విద్యుత్ సంస్థలపై వేసిన అప్పులే రూ. 50 వేల కోట్లు అని తెలిపారు. అస్తవ్యస్త నిర్ణయాలు, అవినీతి అత్యాశతో రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని నాశనం చేసిన ఘనత జగన్ దే అంటూ ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబుకు ఏ సంబంధం లేదు: కాల్వ శ్రీనివాసులు**

కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ఓర్వటం లేదని రాయదుర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారు. మొన్న రైతు కోసం, ఇవాళ కరెంట్ చార్జీల పెంపుపై ర్యాలీ హాస్యాస్పదంగా ఉందన్నారు. కరెంట్ చార్జీల పెంపునకు చంద్రబాబుకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాపాలే ఇవాళ ఛార్జీలు పెంపు పరిస్థితికి కారణమని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలు ఇచ్చారని.. విద్యుత్ రంగాన్ని స్వార్థపూరిత ఆలోచలతో నాశనం చేశారన్నారు. అస్తవ్యస్త పాలనతో ప్రజలపై భారం మోపారని తెలిపారు. వైసీపీ చేసిన మోసానికి ఇవాళ వారే ర్యాలీలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెడుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. వైసీపీ ఆది నుంచి అసత్యాలు ప్రచారం చేస్తోందని.. దీన్ని ప్రజలు గమనించాలన్నారు. జగన్ పాపాలు కడిగేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా.. కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా తీసుకొస్తుందని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## నాటి పాపాలు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయ్

### మంత్రి బాల వీరాంజనేయ స్వామి



**ప్రకాశం:**నాడు ముఖ్యమంత్రిగా జగన్ చేసిన పాపాలు నేటికీ రాష్ట్ర ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయని మంత్రి బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రజలపై నాడు విద్యుత్ భారాలు మోపి నేడు ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపు నివ్వడం సిగ్గుచేటని మండిపడ్డారు. తాను పెంచిన చార్జీలపై తన పార్టీ శ్రేణులతోనే ధర్నాలు చేయించడం సైకో చర్య. ఏపీఈఆర్సీ అనుమతించిన దాని కన్నా రూ.19 వేల కోట్లు అదనంగా విద్యుత్ కొనుగోళ్లకు ఖర్చు చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యూనిట్ రూ.5 లకే వచ్చే విద్యుత్‌ను కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.14 కు కొనుగోలు చేసింది జగన్ కాదా అని నిలదీశారు. జగన్ తన అవినీతిని ప్రజలపై సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం మోపేందుకు నాడే ఏపీఈఆర్సీ అనుమతి కోరింది వాస్తవం కాదా అని అడిగారు. జగన్ అవినీతి, ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. ఇవ్వన్నీ తెలిసి కూడా దొంగే దొంగ అన్నట్టు జగన్ తీరు ఉందంటూ విమర్శలు గుప్పించారు. పవర్ చార్జీలు పెంచినందుకే జగన్‌కు ప్రజలు పవర్ పీకేశారన్న విషయం జగన్ తెలుసుకోవాల్లారు.. జగన్ ఇకనైనా ప్రజలను మోసం చేయడం మానుకొని వాస్తవాలు గ్రహించాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హితవుపలికారు.

**జగన్‌ది తుగ్లక్ చర్యే: మంత్రి గొట్టిపాటి**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన జగన్ రెడ్డి హయాంలోనే జరిగిందని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే చార్జీలను పెంచాలని డిస్కంలు ఈఆర్సీని కోరాయన్నారు. 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదని అన్నారు. జగన్ విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రతిపాదించి.. నేడు వాటిపై ధర్నాలు చేయడం తుగ్లక్ చర్య అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు గుప్పించారు.

**వైసీపీ నిరసనలు...** కాగా.. కరెంట్ చార్జీల పెంపునకు నిరసగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పోరుబాటకు దిగింది. విశాఖపట్నంలోని గురుద్వార్ జంక్షన్ నుంచి ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వరకు వైసీపీ నేతల పాదయాత్ర చేపట్టారు. మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ నేతలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లాలో వైసీపీ నిరసన ర్యాలీలు చేపట్టింది. పులివెందుల్లో ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారు.

## విద్యుత్ ఛార్జీలపై వైసీపీ పోరుబాట




**అమరావతి:**కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటను నిర్వహించింది. చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపిస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. రాష్ట్రప్రజలపై రూ. 15 వేల కోట్ల అదనపు భారం మోపిందని ఆరోపించింది. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరిలో మాజీ మంత్రి రోజా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ అన్నట్లుగా చంద్రబాబు పాలన ఉందని విమర్శించారు. ఓటేసిన ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం కాటేస్తుందని ఆరోపించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసనలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, ఎన్నికలకు ముందు మాటలకు ఇప్పటి చేతలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు తగ్గించాలని రైతులు డిమాండ్ చేస్తే వారిపై కాల్పులు జరిపిన ఘనుడు చంద్రబాబు అన్ని ఆరోపించారు.

## విద్యుత్‌పై నాలుక మడతేసిన చంద్రబాబు

**ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి - వైకాపా ఆందోళనలో విమర్శలు గుప్పించిన అంబటి**

**గుంటూరు:**మేం వస్తే..విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం... కరెంట్ సక్రమంగా ఇస్తామన్న బాబు ఇప్పుడు మాటమార్చి ప్రజలపై భారం మోపుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ ఏపీ వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గుంటూరులో నిర్వహించిన వైసీపీ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'తమ్ముళ్లు మీరు మాకు ఓటు వేయండి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తగ్గించడం సంగతి దేవుడు ఎరుగు, చార్జీల మోత మోగుతుంది. వైసీపీకి 11 సీట్లు అనుకోవద్దు, సంబర పడవద్దు.. 40 శాతం ఓట్లు ఉన్నాయి అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. సిఎంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడు అన్ని ఇచ్చిన జగన్మోహన్ రెడ్డిని కాదని, కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, ప్రజల తరఫున పోరాడితే, వైసీపీ నాయకులు పై సోషల్ మీడియా పేరుతో కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా టోల్ చార్జీలు వసూలు చేయాలని చూస్తుందని, ఆ విషయాన్ని నిలదీస్తే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. నాతో సహా ,వైసీపీ సీనియర్ నాయకులు, అందరి మీద కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడి రాజకీయాలు చేసేవాళ్లం కాదన్నారు. విద్యుత్ చార్జీలతోపాటు, ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వరి ధాన్యానికి బస్తాకు కనీసంరూ. 1740 గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇప్పటివరకు ఒక్క బస్తా కూడా గిట్టుబాటు ధరకు కొనలేదని, 1300కు, 1400కు బేరాలు ఆడి మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారన్నారు.

## మన్మోహన్ గొప్ప ఆర్థిక వేత్త

### ఆయన మరణం తీరని లోటు: జగన్



**పులివెందుల:** మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందులలోని తన నివాసంలో జగన్ మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణల తో దేశ పురోభివఅద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ గా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. ఏ బాధ్యత నిర్వహించినా ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక మహా నాయకుడిని కోల్పోయిందని చెప్పారు.

# ప్రతి కుటుంబం సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- పథకంతో ఆర్థిక స్వావలంబనతో పాటు పర్యావరణానికీ మేలు
- కరెంటు బిల్లుల భారానికి పూర్తిస్థాయిలో చెక్ పెట్టేందుకు వీలు
- మిగులు విద్యుత్ ద్వారా ఆదాయాన్నీ ఆర్జించవచ్చు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ** : భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగపడుతున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో పీఎం సూర్యఘర్ పథకంతో లబ్ది పొందుతున్న విశ్రాంత ఆర్ అండ్ బీ ఇంజనీర్ ఏఆర్‌ఎస్‌పీ ప్రసాద్ ఇంటిని సందర్శించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఆయన ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుత్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ఏర్పాటు చేసుకోకముందు, ప్రస్తుతం వస్తున్న కరెంటు బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి తద్వారా ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా ప్రతిఒక్కరూ వెళ్లి, సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ పథకం 2024, ఫిబ్రవరి 15న ప్రారంభమైందని.. ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చున్నారు. ఏఆర్ఎస్‌పీ ప్రసాద్ ఇంటికి గతంలో దాదాపు మూడు వేల వరకు కరెంటు బిల్లు వచ్చేదని.. ఇప్పుడు పూర్తిగా జీరో బిల్లు వస్తోందని.. తాజా బిల్లును చూస్తే తన అవసరాలకు సరిపోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడంతో రూ. 325 ప్రభుత్వం నుంచి తిరిగి పొందే అవకాశం వచ్చిందన్నారు. పథకం వల్ల ఏ మేరకు ప్రయోజనాలు ఉన్నాయో ఈ సంఘటన ద్వారా తెలుసుకోవచ్చని.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా సోలార్‌రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా తిని ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. రూ. 20 వేలు లబ్దిదారు వాటా పోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా అయిదు నెలల కిందట 3 కేవీ సామర్థ్యమున్న సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నానని.. దీంతో చాలా ప్రయోజనం పొందుతున్నానని పథకం లబ్దిదారు, విశ్రాంత ఇంజనీర్ ఏఆర్‌ఎస్‌పీ ప్రసాద్ తెలిపారు. రూ. 78 వేల రాయితీ లభించిందని.. ఈ పథకం చాలా ఆనందాన్నిస్తోందని.. ఇది చాలా మంచి పథకమని అన్నారు. మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల తిరిగి ఆదాయం వస్తోందన్నారు. మరో ఇద్దరికి ఈ సౌర విద్యుత్ వ్యవస్థ పెట్టించానని.. సామాజిక బాధ్యతగా మరో పది మంది పథకం ద్వారా ప్రయోజనం పొందేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. గుంటుపల్లిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి.. అక్కడి కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది చెత్త



నుంచి సంపద తయారీ కేంద్ర కార్యకాలాపాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీప్రధానికి చిత్రకారుడి నివాళులు



**కొడంగల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని డా"మన్మోహన్ సింగ్ మరణవార్త విన్న ప్రముఖ చిత్రకారుడు డా"సున్నపు అశోక్ మన్మోహన్ సింగ్ చిత్రపటం గీసి నివాళులర్పించారు. భారతదేశం చిత్రపటంలో మన్మోహన్ సింగ్ చిత్రం ఉండేటట్లుగా కార్టూన్ పై బొమ్మగీసి నివాళులర్పించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళులర్పించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దివంగతులు కావడంతో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు

● కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు . బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, %చీవీజ% అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బియ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపిన కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే ఎం ప్రతాప్ ప్రగాఢ సంతాపం తెలుపుతూ, అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్లో, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీసెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముహమ్మద్ కాజా, మేకల ఎల్లయ్య , షేక్ బాబు మియా, పాషా, వాజిద్, నారాయణ, మజర్, సోహెల్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం గొప్ప జ్ఞానాన్ని ఇస్తుంది

● మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్,
ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** ధ్యానం గొప్ప జ్ఞానాన్ని ఇస్తుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ధ్యాన పిరమిడ్ మనకు అందుబాటులో ఉందని జీవ హింస చేయకుండా ధ్యానం చేసి మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం మహా ధ్యాన మహేశ్వర పిరమిడ్ ఆధ్వర్యంలో 11 రోజులపాటు ధ్యానం తో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ ధ్యానం కోసం దేశ విదేశాల నుంచి ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తున్నారు అని తెలిపారు. ధ్యానుల వసతుల కోసం పిరమిడ్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధ్యాన మహా పిరమిడ్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ జోగు వీరయ్య గంప శీను అంజి శ్రీకాంత్ మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిని అన్నివిధాల అభివృద్ధి చేస్తా..

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, డిసెంబర్, 27 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ పరిధిలోని సికింద్రాబాద్ రైల్ నిలయంలోని రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్ గారితో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గత ఏడాది కాలంగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయించడం కోసం పక్కా ప్రణాళికతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుస్తూ వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు బి మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని అనుమతులు పొందిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం రైల్వే అధికారులను కలిసి త్వరితగతిన బ్రిడ్జి ల నిర్మాణం మొదలుపెట్టాలని కోరుతూ బ్రిజీల నిర్మాణం కోసం రైల్వే అధికారులు సహకారం చాలా ఉన్నదని అందుకు మల్కాజిగిరి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి ఆర్. కె పురం పై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మించాలని,తుర్కపల్లి ఆర్.యు.బి నిర్మాణం కోసం అన్ని అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లభించాయని రైల్వే శాఖ పనులు త్వరగా ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.బొల్లారం బజార్ కొత్త బస్తీ ప్రాంతంలో రైల్వే స్థలంలోని నాలా సమస్యను టన్నెల్ విస్తరించి పరిష్కరించాలని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ మరియు మల్కాజిగిరి లోని రైల్వే క్వార్టర్స్ దుర్గా మాత టెంపుల్ దశాబ్దాలుగా క్రితం ప్రతిష్టించడం జరిగింది, ఈ ఆలయాలను కూల్చివేయాలని రైల్వే అధికారులు నోటీసులు జారీ చేయడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారిని ఆశ్రయించడంతో ఈ రైల్వే జనరల్ మేనేజర్ తో జరిగిన సమావేశంలో దశాబ్దాలుగా అక్కడి ప్రజలు నమ్మకంగా అమ్మవార్లను కొలవడం, తెలంగాణ రాష్ట్ర ప్రతీక అయిన బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడాలని, ఆలయాలను కూల్చే ఆలోచన విరమించుకోవాలని.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో రైల్వే స్థలం ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న చిన్నపాటి స్థలంలో స్థానిక పేద మహిళలు కుట్టు మిషన్ ఏర్పాటు చేసుకుని,జీవనోపాధి సాగిస్తున్నారని, ఆ స్థలం ఖాళీ చేయాలని రైల్వే అధికారులు బోర్డు ఏర్పాటు చేశారని, మహిళలకు న్యాయం.చేయాలని ఎమ్మెల్యే కోరారు.సానుకూలంగా స్పందించిన అరుణ్ జైన్ త్వరలోనే వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు.బి.లు ప్రారంభం అవుతాయని , ఆర్.కే పురం పై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపిస్తామని ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామనిఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, జీ.కే.హనుమంతరావు , చిన్న యాదవ్ రాజశేఖర్ అన్నారు.

## భారత ఆర్థిక, ఆధ్యాత్మిక ఆధ్యుడు మన్మోహన్‌సింగ్

● ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పార్టీ ముఖ్య నేతల సమక్షంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి కూనా శ్రీశైలం గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్1982 నుండి 1985 వరకు ఆర్బిఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా, 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు. పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకాలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారని పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పథకమును పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని తెలిపారు. 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగిందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్, కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప,ఐలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌదశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు,తౌఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

● మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన గ్రామ అధ్యక్షులు జొన్నాడ రమేష్, ఉపాధ్యక్షులు బీర్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నాడ రఘు, కత్తుల చిన్న రామచంద్రయ్య



**శంషాబాద్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** శంషాబాద్ మండలం, ముచింతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జొన్నాడ రమేష్ , ఉపాధ్యక్షులు బీర్ల కృష్ణ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు అర్పించడం జరిగింది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలు అందించాడని గ్రామ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు, ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు, ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ మెంబర్ చిలకమర్రి నరసింహ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు ఆయన ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు దేశానికి అందించిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జే బాబూరావు, జేడీ రమేష్ , బి,వెంకటేష్, కే కృష్ణ, బి,నవీన్ కే భాస్కర్ , కె అనిల్ , పవన్ కళ్యాణ్ , పెంటయ్య, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు




**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** అందిరికీ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, జ్ఞానాన్ని పంచుతూ కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో పత్రీజీ ధ్యాన మహా యాగం అత్యంత వైభవంగా జరుగుతోంది. యాగంలో 7వ శుక్రవారం నిర్వహించిన యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం కార్యక్రమాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. యోగా నిపుణులు వెంకటేష్ యోగా ఆసనాలు, ప్రాణాయణం, ముద్రలు గురించి ధ్యానులకు చక్కటి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే చైతన్య, మాస్టర్ తేజాలు వేదపఠనం అద్భుతంగా నిర్వహించి ధ్యానులకు చక్కటి వేద జ్ఞానాన్ని అందిస్తున్నారు. మరోవైపు సంగీత నాధ ధ్యానం కార్యక్రమం ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ లోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో అద్భుతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహా యాగం 7వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు బ్రహ్మర్షి పత్రీజీ, స్వర్ణమాల పత్రీ వీడియో సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో వసుదైక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరం నాగేంద్ర పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా యువతకు అద్భుతమైన జ్ఞానం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవరావు, పిఎస్ఎస్ఎం కృష్ణా జిల్లా అధ్యక్షులు రాజకుమారి, విజయనగరం జిల్లా పిరమిడ్ మాస్టర్లు తమ బృందాలతో కలిసి వచ్చి తమ సందేశాలు ఇచ్చారు. పత్రీజీ ధ్యాన మహా యాగం లో 7వరోజు డిసెంబర్ 27న థర్డ్ ఐ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్‌లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఎం. శ్రీధర్, ధ్వారకానాథ్, రామాచారి, స్వర్ణలత, అల్లాభక్షు, గీతాబాలనీ పాల్గొని తమ సందేశాలు ఇచ్చారు. థర్డ్ ఐ అంటే ఏమిటి, ధ్యానం ద్వారా థర్డ్ ని ఎలా జాగృతం చేయాలి, థర్డ్ ఐ గావ్‌తో ఏమిటి ప్రయోజనాలు, అనే విషయాల గురించి చక్కగా వివరించి ధ్యానులకు అద్భుతమైన జ్ఞానాన్ని అందించారు.

## మాజీ మంత్రి హరీశ్ రావును కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నేత



**చేవెళ్ల, డిసెంబర్ 27 ( నినాదం న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్‌గౌడ్ నగరంలోని కోకాపేట ఆయన నివాసంలో మర్యాదపూర్వకరంగా కలిసి తిరుపతి, అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయపరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడుతూ.. ప్రజలకోసం నిరంతరాయంగా పోరాడాలని హరీశ్‌రావు సూచించినట్లు అంజన్‌గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే హరీశ్ రావును కలిసిన వారిలో గవర్నమెంట్ జూనియర్ కాలేజస్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.కృష్ణ కుమార్ తదితరులు ఉన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



**అల్వాల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** గొప్ప ఆర్థిక సంస్కరణల సారథి మన్మోహన్ సింగ్ గురువారము 9.51 నిమిషములకు చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు .మృదుభాషిగా, మచ్చలేని రాజ నీతిజ్ఞుడిగా పేరుపొందారు. ప్రధానిగా 2004 నుంచి 2014 వరకు రెండుసార్లు ప్రధానిగా కొనసాగారు అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ 134 డివిజన్ 135 కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు జయశంకర్ విగ్రహము దగ్గర జెసి ప్రాంగణం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, సంజీవ్ కుమార్, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు , సంతోష్ రెడ్డి భాస్కర్, సంతోష్ సాగర్, నజీర్ ,సాయికుమార్, కిట్టు, బాల మల్లేష్ ,వెంకటేష్ గౌడ్, శకుంతల నాయుడు, రమాదేవి, లక్ష్మి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ




**అల్వాల్, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** అయ్యప్పమహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ ఆల్వాల్ ఎల్లమ్మ టెంపుల్ దగ్గర నరేష్ యాదవ్ ,శ్రీశైలం యాదవ్ , మల్లికార్జున్ యాదవ్, నాగి, కిరణ్, నరేష్, చింటూ సురేష్ యాదవ్ ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్)** కడ్తాల్ మండల కేంద్రంలో రాయి కంటి సాలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ తో కలిసి సాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సాలమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు . తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జైపాల్ యాదవ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జోగు వీరయ్య నాయకులు మంగళపల్లి నరసింహ లాయక్ ఆలీ పాండు సురేష్ బిక్షపతి రాజు శ్రీకాంత్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్‌కు హాజరైన దూదు చౌహాన్



**మహేశ్వరం, డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సభావత్ బూరి శ్రీను నాయక్ కుమారుడు సింధు - కళ్యాణ్ నాయక్ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, అమన గల్ వ్యవసాయ కమిటీ చైర్పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, సీనియర్ నాయకులు లావడ్యా గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ హిరాలాల్ నాయక్, కేతావత్ తులసి రామ్ నాయక్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాము చౌహన్, మహేశ్వరం మండలం పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడ్తాల్ యూత్ అధ్యక్షులు వినోద్ నాయక్, ఎస్టి సెల్ చైర్మన్ ఆనంద్ నాయక్, కృష్ణ నాయక్, కడ్తాల్ మండలం జనసేన సీనియర్ నాయకులు సరియానాయక్, బాబూలాల్ నాయక్, నాయకులు సాయి నాయక్, రాజు నాయక్, తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు రవి నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# కీళ్ల నొప్పులు, వాపులు తగ్గాలంటే.. ఈ చిట్కాలను పాటించండి..!

చలికాలంలో సహజంగానే మన శరీరంలో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. తగ్గిన ఉష్ణోగ్రత కారణంగా రక్త సరఫరా సరిగ్గా జరగదు. అందుకని శరీరం తనకు తాను వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో కీళ్ల వద్ద రక్త సరఫరా సరిగ్గా జరగదు. దీంతో వాపులు వచ్చి నొప్పి వస్తుంటుంది. అందుకనే ఆర్థరైటిస్ లేదా ఆస్టియోపోరోసిస్ సమస్య ఉన్నవారు చలికాలంలో తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. ఇక ఈ సమస్యలు లేకున్నా కొందరికి చలికాలం వచ్చిందంటే చాలు.. వాపులు, నొప్పులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. అయితే కింద చెప్పిన ఆరోగ్య చిట్కాలను పాటిస్తే చలికాలంలో వచ్చే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కీళ్ల వాపులు కూడా తగ్గిపోతాయి. ఇక ఆ ఆరోగ్య చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆహారాలు..



క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. క్యాల్షియం మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు, చీజ్ వంటి వాటిల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అయితే పాలు, పాల ఉత్పత్తులు పడని వారు, తీసుకోలేని వారు బాదంపాలు, సోయా పాలు, తృణ ధాన్యాలు, పప్పు దినుసులు, ఉడకబెట్టిన శనగలు, సోయాబీన్స్, చియా సీడ్స్, రాజ్మా గింజలు, పెసలు, నువ్వులు వంటి ఆహారాలను తీసుకోవచ్చు. వీటిల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఇవి ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతాయి.

### ఆకుకూరలు..

ఈ సీజన్‌లో ఆకుకూరలను అధికంగా తీసుకోవడం వల్ల కూడా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే క్యాల్షియం అధికంగా ఉండే కూరగాయలను సైతం తీసుకోవచ్చు. ముఖ్యంగా కేల్, బ్రోకలీ, బెండకాయలు, పాలకూర, మొలకలు, బీన్స్ వంటి ఆహారాలను తీసుకోవడం ద్వారా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో చలికాలంలో వచ్చే కీళ్ల నొప్పుల నుంచి బయట పడవచ్చు. అదేవిధంగా పలు రకాల యోగాసనాలను వేయడం వల్ల కూడా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యోగా గురువుల వద్ద ఆసనాలు నేర్చుకుని వేస్తే మందులు, ఆహారంతో పనిలేకుండా కీళ్ల నొప్పుల నుంచి బయట పడవచ్చు.



### ట్యాబ్లెట్లు..



ఇక డాక్టర్ల సలహాల మేరకు విటమిన్ డి, క్యాల్షియం సప్లిమెంట్లను వాడవచ్చు. రెండింటినీ కలిపి వాడడం వల్ల విటమిన్ డి మన శరీరంలోని క్యాల్షియంను అధికంగా శోషించుకునేలా చేస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే ఎముకల దృఢత్వానికి మెగ్నిషియం, జింక్, కాపర్, మాంగనీస్, బోరాన్ వంటి పోషకాలు కూడా అవసరం అవుతాయి. అందుకని మల్టి విటమిన్ ట్యాబ్లెట్లను కూడా డాక్టర్ సలహా మేరకు వాడుకోవచ్చు. అలాగే కాస్తంత శారీరక శ్రమ చేయడం వల్ల కీళ్లలో కదలిక ఏర్పడుతుంది. దీంతో ఆ భాగంలో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు తేలికపాటి వాకింగ్ చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇలా పలు రకాల చిట్కాలను పాటించడం వల్ల చలికాలంలో వచ్చే ఆర్థరైటిస్ నొప్పులను తగ్గించుకోవచ్చు.

## అవని

### రోజూ లంచ్‌లో ఈ ఫుడ్‌ను తింటున్నారా..

# అయితే జాగ్రత్త..!



రోజూ మనం ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ చేస్తుంటాం. అయితే బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌ను కాస్త ఎక్కువగానే తింటుంటాం. దీంతోపాటు చాలా సందర్భాల్లో ఈ ఆహారాలతోపాటు జంక్ ఫుడ్‌ను కూడా తింటుంటాం. అయితే ఇలా తినడం ఆరోగ్యానికి అసలు మంచిది కాదని సైంటిస్టులు చెబుతున్నారు. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్ లేదా మధ్యాహ్నం డిన్నర్‌లో రకరకాల జంక్ ఫుడ్‌లను తింటుంటారు. నూనె పదార్థాలు కూడా వాటిల్లో ఉంటాయి. అయితే ఇలా తినడం వల్ల బరువు పెరిగిపోతారని వారు అంటున్నారు. ఈ మేరకు సైంటిస్టులు చేపట్టిన తాజా అధ్యయనాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా చాలా మంది మధ్యాహ్నం లంచ్ సమయంలో జంక్ ఫుడ్‌ను అధికంగా తింటున్నారని తేలింది.



### ఫాస్ట్ ఫుడ్..

మధ్యాహ్నం లంచ్ సమయంలో జంక్ ఫుడ్‌ను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో చేరే క్యాలరీలు పెరిగిపోతాయి. కానీ అందుకు తగిన వ్యాయామం ఉంటే ఏమీ కాదు. అయితే నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది రోజూ గంటల తరబడి కంప్యూటర్ల ఎదుట కూర్చుంటున్నారు కానీ వ్యాయామం చేయడం లేదు. దీంతో మధ్యాహ్నం చేస్తున్న లంచ్ కారణంగానే చాలా మంది అధికంగా బరువు పెరిగిపోతున్నారని సైంటిస్టులు చెబుతున్నారు. ఇక అధికంగా బరువు పెరిగిపోవడానికి పలు ఆహారాలు కారణమవుతున్నాయని వారు అంటున్నారు. ఉదయం హడావిడిలో చాలా మంది లంచ్ బాక్స్ పెట్టుకోరు. దీంతో మధ్యాహ్నం సమయంలో సమయం లేదనో, మరేదైనా కారణాల వల్లో చాలా మంది ఫాస్ట్ ఫుడ్‌ను తింటుంటారు. ఇది అసలు ఏమాత్రం మంచిది కాదు. ఎప్పుడో ఒకసారి అయితే ఓకే కానీ రోజూ మధ్యాహ్నం లంచ్‌లో భాగంగా ఫాస్ట్ ఫుడ్‌ను తింటే అది మన ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపిస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక లంచ్‌లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది.

### చాక్లెట్లు, బిస్కెట్లు..



ఇక కొందరు లంచ్ చేయకుండా చాక్లెట్లు, బిస్కెట్లు వంటి వాటిని మధ్యాహ్నం టైమ్‌లో తింటుంటారు. వాస్తవంగా చెప్పాలంటే మధ్యాహ్నం అన్నం తిన్నా ఓకే కానీ ఇలా చాక్లెట్లు, బిస్కెట్లను తింటే శరరీంలో అనవసరంగా క్యాలరీలు చేరుతాయి. ఈ పదార్థాల్లో ఉండే మైదా పిండి, చక్కెర మన ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. మన బరువు పెరిగేలా చేస్తాయి. దీంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు కారణమవుతాయి. కనుక మధ్యాహ్నం సమయంలో వీటిని కూడా తినరాదు. అలాగే కొందరు లంచ్ లో భాగంగా సలాడ్స్ ను క్రీములతో తింటుంటారు. సలాడ్స్ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వాటిపై క్రీమ్ వేయడం వల్ల సలాడ్స్‌ను తిన్నా ఉపయోగం ఉండదు. పైగా క్రీములు మన ఆరోగ్యానికి హానికరం. కనుక క్రీము లేకుండా సలాడ్స్‌ను తింటే మేలు జరుగుతుంది.

### కూల్ డ్రింక్స్..



మధ్యాహ్నం లంచ్‌లో భాగంగా కొందరు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కాస్త ఎక్కువగానే తింటుంటారు. వాస్తవానికి ఇవి కూడా మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోయేలా చేస్తాయి. దీంతో గుండె పనితీరు దెబ్బ తింటుంది. హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలకు సైతం దూరంగా ఉండాలి. అలాగే కొందరు లంచ్‌లో కూల్ డ్రింక్స్ లేదా పండ్ల రసాలను తాగుతుంటారు. ఇవి మన బరువును పెంచుతాయి కనుక వీటికి కూడా దూరంగా ఉండాలి. ఇలా పలు రకాల ఆహారాలను లంచ్‌లో తీసుకోవద్దు. దీంతో బరువు పెరగకుండా చూసుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. ముఖ్యంగా గుండెకు హాని కలగకుండా ఉంటుంది.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

### మార్కెట్‌లో దుమ్మురేపుతున్న మైలేజ్ ఫ్రెండ్లీ కార్లు.. ది బెస్ట్ కార్లు ఇవే..!

సొంత కారు కొనుగోలు చేయడం అనేది భారతదేశంలోని ప్రతి మధ్య తరగతి ప్రజల కలగా ఉంటుంది. ఈ కలను నెరవేర్చుకోవడానికి వారు తమ పొదుపుతో పాటు వాహన రుణం తీసుకుని మరీ కారును కొనుగోలు చేస్తూ ఉంటారు. అయితే కారు కొనుగోలు అనేది సులభంగా అయినా దాని నిర్వహణ అనేది కష్టం కాకూడదని మైలేజ్ ఎక్కువనిచ్చే కార్లను ఎంచుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రూ.7 లక్షల కంటే తక్కువ ధరలో బెస్ట్ మైలేజ్ ఇచ్చే కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి మైలేజ్ పరంగా చాలా మంచి కారు. న్యూ జెనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని మాన్యువల్ గేర్‌బాక్స్ వేరియంట్ 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ మోడల్ 25.75 కిలో మీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇది 1.2 లీటర్ త్రీ సిలిండర్ జెడ్ సిరీస్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 80.4 బీహెచ్‌పీ, 4300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి మైలేజ్ పరంగా చాలా మంచి కారు. న్యూ జెనరేషన్ మారుతి సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. దీని మాన్యువల్ గేర్‌బాక్స్ వేరియంట్ 24.8 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.



అలాగే ఆటోమేటిక్ మోడల్ 25.75 కిలో మీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇది 1.2 లీటర్ త్రీ సిలిండర్ జెడ్ సిరీస్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 80.4 బీహెచ్‌పీ, 4300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లో 12 కలర్ ఆప్షన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు ధర రూ. 5.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఈ కారు మాన్యువల్ పెట్రోల్ వేరియంట్ 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19.2 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. టాటా టియాగో కారు ధర రూ. 5 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారు మాన్యువల్ వేరియంట్ 20.09 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 19 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇందులో 1.2-లీటర్ ఇంజన్ ఉంది. ఈ కారు 6000 ఆర్‌పీఎం వద్ద 84.8 బీహెచ్‌పీ, 3300 ఆర్‌పీఎం వద్ద 113 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ నాలుగు వేరియంట్లు, 9 రంగు ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ఈ కారు ధర రూ. 5.54 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ మాన్యువల్ వేరియంట్ 23.56 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 24.43 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. రెనాల్ట్ క్విడ్ ధర రూ. 4.69 లక్షలు (ఎక్స్-షోరూమ్) వద్ద ప్రారంభమవుతోంది. ఇందులో 6 కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కారులో 1.0-లీటర్ ఇంజన్ ఉంటుంది. ఈ కారు ఆటోమేటిక్ వేరియంట్ 22.3 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. అలాగే మాన్యువల్ వేరియంట్ 21.46 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

# రూ.79 వేలు దాటిన బంగారం..

## అదే బాటలో వెండి..!



అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతోపాటు జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 పుంజుకుని రూ.79,200లకు చేరుకున్నది. గురువారం తులం బంగారం ధర 78,850 వద్ద స్థిర పడింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.350 పెరిగి రూ.78,800 పలికింది. ఇక వరుసగా నాలుగో సెషన్‌లో శుక్రవారం కిలో వెండి ధర రూ.900 వృద్ధి చెంది రూ.91,700లకు చేరుకున్నది. నాలుగు సెషన్లలో కిలో వెండి ధర రూ.3,550 వృద్ధి చెందింది. నెలాఖరులో బ్యాంకర్లు, దిగుమతి దారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడంతో డాలర్‌పై రూపాయి విలువ భారీగా పతనమైంది. శుక్రవారం ఫారెక్స్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ దాదాపు రెండేండ్ల రూ.85.80లకు పతనమైంది. తిరిగి ఆర్బీఐ జోక్యంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి 23 పైసల నష్టంతో రూ.85.50 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ ధర రూ.56 క్షీణించి రూ.76,771లకు చేరుకున్నది. మార్చి డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్స్ కిలో ధర రూ.27 పతనమై రూ.89,609లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ గోల్డ్ ధర 13.70 డాలర్లు పడిపోయి 2,640.20 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.74 శాతం పతనంతో 30.17 డాలర్లకు చేరుకుంది.

### ఆర్బీఐ గుడ్‌న్యూస్.. థర్డ్ పార్టీ యాప్స్‌తో చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్!





ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ హోల్డర్‌లను థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్‌ల ద్వారా చెల్లింపులు చేయడానికి, స్వీకరించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుక్రవారం అనుమతి ఇచ్చింది. థర్డ్-పార్టీ అప్లికేషన్‌లపై పూర్తికి లోబడి ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల నుండి చెల్లింపులను ప్రారంభించాలని నిర్ణయించినట్లు సెంట్రల్ బ్యాంక్ సర్క్యులర్‌లో తెలిపింది.. యూపీఐ లావాదేవీల విషయంలో భారత్ దూసుకుపోతోంది. రోజురోజుకు యూపీఐ చెల్లింపు వ్యవస్థ మరింత మెరుగు పడుతోంది. ఈ యూపీఐ చెల్లింపుల విధానంలో ఆర్బీఐ కీలక మార్పులు చేసింది. ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ అందిస్తున్న కంపెనీల వాలెట్లలో ఉన్న మొత్తాన్ని ఇక నుంచి థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్లను వినియోగించి చెల్లింపులు చేసుకునే విధానం మార్పులు చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆర్బీఐ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కేవైసీ చేసుకున్న వినియోగదారులు ఈ థర్డ్ పార్టీ యాప్స్ నుంచి లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. సాధారణంగా కొంత డబ్బును ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల్లో ముందుగా డిపాజిట్ చేయవచ్చు. వాటిని వాలెట్లు లేదా ప్రీపెయిడ్ కార్డులు అని పిలుస్తారు. మీరు వాటి ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలకు చెల్లింపులు చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా డబ్బును ఖర్చు చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. ప్రస్తుతానికి, ఈ చెల్లింపులను పీపీఐ ప్రొవైడర్ నుండి యూపీఐ ద్వారా చేయవచ్చు. ఇప్పటి నుండి ఈ పీపీఐలను ఏదైనా యూపీఐ యాప్‌కి లింక్ చేసుకుని లావాదేవీలు జరుపుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది.

### పెరుగుతున్న యూపీఐ పేమెంట్లు.. రోజు వారీ పరిమితి తెలిస్తే షాక్

భారతదేశంలో నోట్ల రద్దు తర్వాత ఆన్‌లైన్ చెల్లింపులు బాగా పెరిగాయి. ముఖ్యంగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన యూపీఐ చెల్లింపులు బాగా పెరిగాయి. యూపీఐ అనేది భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన చెల్లింపు పద్ధతుల్లో ఒకటిగా మారింది. యూపీఐ ద్వారా కొనుగోలుదారుల బ్యాంకు ఖాతాల నుంచి వ్యాపారులు, వ్యక్తులకు రియల్‌టైమ్ చెల్లింపులను అనుమతిస్తుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన యూపీఐ చెల్లింపుల సాధారణ పరిమితిని ఒక్కో లావాదేవీకి రూ.1,00,000గా నిర్ణయించింది . అయితే అన్ని బ్యాంకులు వినియోగదారులను ఈ స్థాయి వరకు లావాదేవీలు నిర్వహించడానికి అనుమతించవు. యూపీఐ నెట్‌వర్క్‌లోని వివిధ బ్యాంకులు రోజువారీ, వార, నెలవారీ చెల్లింపుల కోసం వారి సొంత లావాదేవీ పరిమితులను కలిగి ఉన్నాయి. నూతన వినియోగదారుల కోసం, మొదటి 24 గంటల వరకు రోజువారీ లావాదేవీ పరిమితి రూ.5,000గా ఉంది. వివిధ బ్యాంకుల ద్వారా రోజువారీ యూపీఐ చెల్లింపు పరిమితుల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

**రోజువారీ యూపీఐ చెల్లింపు పరిమితులు ఇలా**

ఆంధ్రా బ్యాంక్ పరిమితిని రోజుకు రూ.1,00,000, అలహాబాద్ బ్యాంక్ రూ.1,00,000, అలహాబాద్ యూపీ గ్రామీణ బ్యాంక్ రూ.40,000, ఐసీఐసీఐ రూ.1,00,000, పీఎన్‌బీ రూ.1,00,000, హెచ్‌డీఎఫ్‌సీ రూ.1,00,000, యాక్సిస్ బ్యాంక్ రూ.1,00,000, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.1,00,000గా ఉంది.




యూపీఐ లావాదేవాలు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలు, మౌలిక సదుపాయాలు, కస్టమర్ బేస్ ఆధారంగా పరిమితులు బ్యాంకు నుంచి బ్యాంకుకు మారుతూ ఉంటాయి. కొన్ని బ్యాంకులు మోసాలు లేదా సాంకేతిక సమస్యలను తగ్గించడానికి తక్కువ పరిమితులను ఏర్పాటు చేసుకుంటాయి. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆసుపత్రులు, విద్యా సంస్థల వంటి నిర్దిష్ట చెల్లింపుల కోసం ప్రతి లావాదేవీకి రూ.5 లక్షల పరిమితిని పెంచింది. బ్యాంకులు కలిగి ఉన్న ఖాతా రకం లేదా లావాదేవీ చరిత్ర ఆధారంగా వివిధ పరిమితులను విధించవచ్చు. ప్రీమియం ఖాతాదారులు లేదా బ్యాంక్‌తో దీర్ఘకాలిక సంబంధం ఉన్నవారు సాధారణ లేదా కొత్త కస్టమర్‌లతో పోలిస్తే అధిక పరిమితులను కలిగి ఉండవచ్చు.అలాగే యూపీఐ సిస్టమ్ సాంకేతిక సామర్థ్యాలు, కార్యాచరణ బ్యాండ్‌విడ్త్ కూడా లావాదేవీ పరిమితులను నిర్దేశించవచ్చు.

## వామపక్ష ప్రగతి శీల శక్తులు ఏకం కావాలి

- కమ్యూనిస్టుల వైపు ప్రజల చూపు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** దేశ స్వతంత్రానికి ముందు బలహీన వర్గాలపై పెత్తనం, వెట్టి చాకిరి, బానిసత్వంతో మగ్గుతున్న రోజుల్లో మార్క్సిజం లెనిన్ సిద్ధాంతాల మీద సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా స్థాపించబడిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీపీఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో స్థాపించబడి పేద వర్గాల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిందన్నారు. 1925లోనే ఆర్ఎస్ఎస్ పుట్టిందని, ఆ సంఘం దేశంలో ఏనాడూ కూడా స్వతంత్రం కావాలని పోరాటం చేయలేదన్నారు. దేశానికి స్వతంత్రం కావాలని పోరాటాలు చేసి త్యాగాలు చేసి సర్దార్ భగత్ సింగ్, రామ్ దేవ్, సీతా రామరాజు వంటి అనేక మంది త్యాగాల పునాదుల మీద స్వాతంత్రం వచ్చిందన్నారు. తెలంగాణలో 4500 కమ్యూనిస్టులు ప్రాణాలు పోగొట్టుకొని 10 లక్షల ఎకరాలు భూమిని పంచి దున్నేవాడికి భూమి కావాలని కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసిందన్నారు. సహపంక్తి భోజనాలు, అంటరానితనం నిర్మూలన కొరకు పోరాటాలు చేసి, సమ సమాజ నిర్మాణం కొరకు పోరాటం కమ్యూనిస్టుల సొంతం అన్నారు. ఇప్పటికీ నూరేళ్లు నిండిన అధికారం రాలేదని రకరకాలు మాట్లాడుతున్నారని, ఇప్పటికి కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు ఎండగడుతున్నది కూడా కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. కమ్యూనిస్టు పార్టీ వామపక్షాలు చీలిపోయినందువల్ల ఉద్యమం బలహీన పడిందన్నారు. దారులు వేరైనా అందరి లక్ష్యం ఒకటే సోషలిజం సమ సమాజ నిర్మాణ లక్ష్యమన్నారు. పీపుల్స్ వార్ గ్రూప్, మావోయిస్టు, జనశక్తి అన్న అందరి లక్ష్యం సమ సమాజ నిర్మాణం వర్గ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడమేనన్నారు. కాంగ్రెస్ అయిన, మిగతా లౌకిక పార్టీలైన కలిసి వామపక్ష ప్రగతిశీల శక్తులు ఒక్కటైతే తప్ప బిజెపి ఎన్డీయే ఎండగట్టలేమన్నారు. సిపిఐ ప్రధానంగా మావోయిస్టు, ఇతరులు కానీ ఇతర పార్టీ అందరూ పునరాలోచించుకొని ఒక వేదిక పైకి వస్తే ప్రజలందరూ ఆకర్షితులవుతారని అన్నారు. దేశానికి భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు నమ్ముతున్నారన్నారు. కమ్యూనిస్టు శక్తులందరూ ఐక్యమై ఒకె వేదిక మీదకు రావాలని నూరేళ్ల సందర్భంగా తెగించి ఉద్యమాలు చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీపీఐ జిల్లా సమితి సభ్యులు మంచాల తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, రమాదేవి తదితరులు ఉన్నారు

### బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ బ్రాంచ్

# గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ బ్రాంచ్ ఏర్పాటుచేసి 75 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా తమ 75 వ వార్షికోత్సవము గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను తమ బ్రాంచ్ లో ఘనంగా జరపుకో వడం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వినియోగదారులకు సాంక్షన్ లెటర్స్ ను వినియోగదారులకు అందించారు. సందర్భంగా బ్యాంకు ఈ వినియోగదారులను ఆహ్వానించి, వారిని సత్కరించడం జరిగినది మరియు వారి సమక్షంలో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేయ్యడం జరిగినది. ఈ సంధర్భంగా బ్రాంచ్ మేనేజర్ కె. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ తమ బ్యాంక్ సుల్తాన్ బజార్ శాఖను 1974 లో ఏర్పాటు చేయడం జరిగిందని, శాఖను ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషకరమని ఆయన చెప్పారు. వినియోగ దారులకు అవసరమైన అన్ని సేవలను అందించడానికి తమ బ్యాంక్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల సేవలు , వ్యక్తిగతమైన అవసరాలకు అందించే సేవల గురించి మరియు డిపాజిట్ల గురించి వివరించారు. అన్ని రకాల వ్యాపార మరియు గృహ రుణాలు, వాహన రుణాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మరియు కస్టమర్స్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం తీరనిలోటు

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, డిసెంబర్ 27(నినాదం):** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి,కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి,దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ, ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు.తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి.నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారనీ అన్నారు.ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియా డారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్, నరసింహ రెడ్డి, సంతోష్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


### పోలీస్ స్టేషన్‌లకు

# కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెడ్తం

- పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్న ఏసీపీలు
- సోషల్‌మీడియాలో పనిచేస్తున్న వాలిపై కేసులు
- అన్ని వేదికలను ఆశ్రయిస్తం ఎవరిని విడిచిపెట్టం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని డిసెంబర్ 27 (నినాదం న్యూస్):** పోలీసులు తమ పద్ధతి మార్చుకోకపోతే పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరిం చారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం, మంచిర్యాల ఏసీపీలు దేశంలో అత్యుత్తమైన పోలీస్‌శాఖకే మచ్చ తెచ్చారని, ఒక వార్డు మెంబర్ కాని ఓ కాంగ్రెస్ నాయకుడికి ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు పోలీస్ అధికారులు వస్తే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మర్యాదపూర్వ కంగా శాలువాలు కప్పే వారని, కానీ ఈనాడు నాయకుడి ఇండ్లలోకి వెళ్లి పోలీసులే శాలువాలు కప్పించుకునే దౌర్భాగ్యంఎక్కడా చూడలేదన్నారు. రామగుండం, మంచిర్యాల ఏసీపీలు పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరిపేరు చెప్పితే వాళ్లపై కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. రామగిరికి చెందిన పూదరి సత్యనారాయణగౌడ్‌పై గత ఆరు మాసాల్లో 9కేసులు నమోదు చేశారని, అందులో 4కేసులు ఒక్కరోజే పెట్టారన్నారు. ఒక్కటే అంశంపై ఒక్క వ్యక్తిపై నాలుగు కేసులు నమోదు చేశారని, అయితే ఒక్క అంశంపై కేసులు పెట్టవద్దనే నిబంధనలు ఉన్నా మంచిర్యాల, రామగుండం ఏసీపీలు బేఖాతరు చేశారన్నారు. దేశంలో గొప్ప రాజ్యాంగం ఉందని, ఆ రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ చేతిలో పట్టుకుని తిరుగుతున్నాడని, అయితే మంథనిలో మాత్రం ప్రజాస్వామ్యం మాత్రం ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయని, వాటిని మరిచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. గతంలో 2010లో ఎలాగైతే పోలీసుకు కాంగ్రెస్ కండువా కప్పామో అదే రీతిలో పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డుల ఏర్పాటుకు సిద్ధం అవుతున్నామన్నారు. చందుపట్ల రణధీర్ అనే వ్యక్తి పూదరి సత్యనారాయణగౌడ్, మల్క రామారావుపై ఫిర్యాదు చేస్తే 420 చీటింగ్ కేసు పెట్టారని, అందులో ఎవరికి సంబంధం లేదన్నారు. అలాగే మరో కేసులో పూదరి సత్యనారాయణగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, అసలు అక్కడ ఎస్సీలే లేరని ఆయన వివరించారు. ఇలా భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఎవరూ భయపడరని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు తాము చెల్లించే పన్నులేనని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి వాళ్లు ఎవరి పేరు చెప్పితే వాళ్లపై కేసులు పెట్టడం మానుకోవాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులపై స్పందించలేదని, పోలీసులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అక్కడే తేల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు పోలీసులు నమోదు చేసిన కేసులు, కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడంపై డీజీపీకి, సీఎంకు, గవర్నర్‌కు, చీఫ్ జస్టిస్‌కు దరఖాస్తు చేస్తామని, అలాగే అన్ని వేదికలను ఆశ్రయిస్తామని ఎవరిని విడిచిపెట్టమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మన్మోహన్ పాత్రను రిజెక్ట్ చేయాలనుకున్నా : అనుపమ్‌ఖేర్

మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్. మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్ట్‌ను వదిలేద్దమనుకు న్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదోకటి.

## సల్మాన్‌ఖాన్ సికిందర్ టీజర్ వాయిదా

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం 11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.



## మనం ఏదైనా చేయగలం : సమంత

కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభి మానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హోలీ డేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.







## వీరమల్లులో పాటపాడిన పవన్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు. పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. అంతేకాదు ఈ పాటను పవన్ కల్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కల్యా ణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కల్యా ణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సా ఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి. మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## మహిళలెవరూ సీఎం సమావేశానికి హాజరుకానవసరం లేదు : పూనమ్‌కౌర్

ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పుటి కపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్. సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలె వరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటీను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ద



## రెండు పార్ట్‌లుగా విజయ్ గౌతమ్

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741